# ప్రజాపక్షం
## జిల్లా అనుబంధం
హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

శనివారం | 19 జూలై, 2025 | పేజీలు : 08


## వీధి కుక్కల దాడిలో బాలుడు మృతి



**ప్రజాపక్షం/శివ్వంపేట:** వీధి కుక్కల దాడిలో బాలుడు మృతిచెందిన ఘటన శివ్వంపేట మండలం రూప్లతండాలో చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం రూప్లతండాకు చెందిన లావణ్య, ఓబ్యల కుమారుడు నితిన్ (మూడున్నర సంవత్సరాలు.) శుక్రవారం సాయంత్రం ఇంటి ఆరుబయట ఆడుకుంటుండగా ఒక్కసారిగా వీధి కుక్కలు దాడి చేయడంతో బాలుడికి తీవ్ర గాయాలు అయ్యాయి. గమనించిన కుటుంబీకులు వెంటనే నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ బాలుడు మృతిచెందాడు. దీంతో తండాలో విషాదచాయలు అలుముకున్నాయి.

## ఇందిరా గాంధీ స్ఫూర్తితో
# మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలి




### కోటి మంది కోటీశ్వరులను చేయడమే ప్రభుత్వ లక్ష్యం
### రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి /చిట్యాల:** ఉక్కు మహిళ ఇందిరాగాంధీ స్ఫూర్తితో మహిళలు ఆర్థిక శక్తిగా ఎదగాలని రాష్ట్ర పంచాయతి రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా చిట్యాల మండలంలోని గవర్నమెంట్ హై స్కూల్ ఆవరణంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మహిళా శక్తి సంబరాల్లో భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి ముఖ్య అతిథిగా రాష్ట్ర మంత్రి దనసరి అనసూయ సీతక్క పాల్గొననున్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ఒంటరి మహిళ గా ఉండి దేశాన్ని పాలించిన ఉక్కు మహిళా ఇందిరా గాంధీ స్ఫూర్తితో మహిళలు ఆర్థికంగా ఎదగాలని తెలిపారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోటి మంది కోటేశ్వర్లను చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తోందని వివరించారు. మహిళా సంఘాలు ఆర్థిక సాధికార శక్తి గా ఎదగాలని ఆమె కోరుకు న్నారు.మహిళా సంఘాలు బ్యాంక్ రుణాలు తీసుకుని కట్టడమే కాదు మహిళ వ్యాపార వేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. ఉచిత బస్సు సౌకర్యం కల్పించడమే కాకుండా మహిళా లను బస్సు ఓనర్లను చేసిన చరిత్ర రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వందని అన్నారు. నియోజకవర్గంలో మహిళా సంఘాలకు ఆరు ఆర్టీసీ బస్సులు ఇచ్చారని మరిన్ని మండలాల్లో బస్సులు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని, వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని మహిళలకు వడ్డీ భారం తప్పిందని మహిళలు ఆర్థికంగా ఎదిగితే కుటుంబం సంతోషంగా ఉంటుందని, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ప్రభుత్వ పథకాలను మహిళల పేరు మీదనే ఇవ్వడం జరుగుతుందన్నారు. మహిళలకు శక్తి క్యాంటీన్లతో పాటు పెట్రోల్ బంకులు, సోలార్ ప్లాంట్లు ఇవ్వడం జరుగుతుందన్నారు. మీకు ప్రావీణ్యం ఉన్న రంగంను ఎంచుకొని వ్యాపారం చేసి ఆర్థిక శక్తిగా ఎదగాలని సీతక్క ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని అన్నారు. కోటి మంది కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం ముందుకు పోతుందని తెలిపారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రభుత్వానికి మీ దీవెనలు ఉండాలని సత్యనారాయణ రావు ఆకాంక్షించారు. అనంతరం వడ్డీ లేని రుణాలను మహిళా సంఘాలకు మంత్రి సీతక్క ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు చేతిలో మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఏ సెర్ప్ డైరెక్టర్ రజిని, అదనపు కలెక్టర్లు విజయ లక్ష్మి, అశోక్ కుమార్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు రామ్ నర్సింహారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి, డిఆర్డీఏ పిడి బాలకృష్ణ, స్థానిక నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## విద్య వైద్యానికి ప్రభుత్వం
# మొదటి ప్రాధాన్యత



### ఎమ్మెల్యే రోహిత్ రావ్

**ప్రజాపక్షం/మెదక్:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్యానికి మొదటి ప్రాధాన్యత ఇస్తుందని మెదక్ ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్ రావ్ అన్నారు. అభివృద్ధి, సంక్షేమం తమ ప్రభుత్వానికి రెండు కళ్ళలాంటివని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. శుక్రవారం మెదక్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లో మెదక్ నియోజకవర్గం లోని 260మంది లబ్ధిదారులకు రూ.1.50 కోట్ల విలువ గల చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి వైపు పయనిస్తుందన్నారు. పేదలకు కార్పొరేట్ వైద్యం అందించేందుకు తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల్లో చెప్పిన విదంగా ఆరు గ్యారెంటీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని తెలిపారు. అన్నదాతలకు రైతు భరోసా, రుణమాఫీ అందజేసినట్లు తెలిపారు. నియోజకవర్గం లో మౌళిక వసతుల కల్పన కోసం ప్రత్యేక దృష్టి సారించినట్లు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులు తెచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.మెదక్ ప్రజలను కుటుంబ సభ్యులుగా భావించి కష్ట సుఖాలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వారి సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమం లో మెదక్ మున్సిపల్ మాజీ చైర్మన్ తొడుపునూరి చంద్రపాల్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ రాగి అశోక్, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు సుప్రభాతరావ్, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్ రెడ్డి, కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, శంకర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు రమేష్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొజ్జ పవన్, శ్రీనివాస్ చౌదరి, ముత్యం గౌడ్, దేమే యాదగిరి, బాబర్, యూత్ కాంగ్రెస్ మెదక్ నియోజకవర్గ అధ్యక్షులు భరత్ గౌడ్, ఉమర్ పాల్గొన్నారు.

## కోటి మంది మహిళలను
# కోటీశ్వరులు చేయడమే లక్ష్యం

### మంత్రి కొండా సురేఖ

**ప్రజాపక్షం/వరంగల్ :** కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయడమే తెలంగాణ ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ అన్నారు. శుక్రవారం వరంగల్ ఎల్బీనగర్ లోని ఏ వన్ ఫంక్షన్ హాల్ లో రాష్ట్ర ప్రభుత్వం పురపాలికల్లో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న 100 రోజుల కార్యక్రమాల్లో భాగంగా బల్దియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఇందిరా మహిళా శక్తి సంబరాల్లో రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ముఖ్య అతిధిగా పాల్గొని, నగర మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదలతో కలసి కార్యక్రమాన్ని జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 100 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ. 2.41 కోట్ల వడ్డీలేని రుణాలు, 98 మహిళా స్వయం సహాయక సంఘాలకు మంజూరైన రూ.12.46 కోట్ల బ్యాంకు లింకేజీ చెక్కులు, 2690 లబ్ధిదారులకు నూతన రేషన్ కార్డులను మంత్రి అందజేశారు.ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ సమాజంలో సగభాగంగా ఉన్న మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితేనే కుటుంబాలతో పాటుగా రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి మహిళలకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ మహిళల పేరు మీద అన్ని పథకాలు అమలు చేయడం జరుగుతోందన్నారు. ప్రతి ఇంటికి ఇల్లాలే వెలుగని, ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామన్నారు మహిళ లక్ష్మీ పథకంలో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ. 10 లక్షలకు ఆరోగ్య శ్రీ పెంపు, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్, పేదల కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ అందుతున్నాయన్నారు.

ఒక్కొక్క ఇందిరా మహిళా శక్తిభవనాన్ని ఐదు కోట్ల రూపాయలతో ప్రభుత్వం నిర్మిస్తున్నదని అన్నారు.అనంతరం మహిళ సంఘాల ద్వారా ఏర్పాటుచేసిన వివిధ రకాల చేనేత ఉత్పత్తులు, తినుబండారాలు తదితర స్టాల్స్ లను మంత్రి, మేయర్, కలెక్టర్ పరిశీలించారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, ఏసిపి శుభం, ఆదనవు కలెక్టర్ సంధ్యారాణి, డిసిఎస్ ఓ కిష్టయ్య, పాల్గొన్నారు.



## విద్యార్థిని సుస్మితకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కిష్టాపురం గ్రామానికి చెందిన గిద్దె సుస్మిత వారణాసిలో ఐఐటీ సీటు సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని సుష్మితను శుక్రవారం కిష్టాపురం గ్రామ పాఠశాల పూర్వ విద్యార్థులు కత్తి సోమయ్య, టీఎన్జీవో హనుమకొండ జిల్లా కార్యదర్శి సోమయ్య, జిల్లా సంయుక్త కార్యదర్శి కత్తి రవీందర్‌లు ఘనంగా సన్మానించి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో గట్టు నర్సింహచారి, తోట సోమనర్సయ్య, చందు, విష్ణుమూర్తి, కునుసోతు శ్రీను, సజ్జన్, వెంకన్న, దేవేందర్, నవీన్, సమ్మయ్య, గిద్దె సాయిలు, యాకయ్య, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ సంఘం జిల్లా కోకన్వీనర్‌గా రామ్మూర్తి

**ప్రజాపక్షం/రాయపర్తి:** మండలంలోని కాట్రపల్లి గ్రామానికి చెందిన బూడిద రామూర్తి తెలంగాణ అంబేద్కర్ సంఘం వరంగల్ జిల్లా కోకన్వీనర్‌గా శుక్రవారం నియమితులయ్యారు.ఈ మేరకు నియామక పత్రాన్ని అంబేద్కర్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జన్ను నర్సయ్య చేతుల మీదుగా అందుకున్నారు.ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ సంఘం నియమ నిబంధనలకు కట్టుబడి, సంఘం బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు. తన నియామకానికి సహకరించిన సంఘం సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు.

## కాంగ్రెస్‌లో చేరికలు

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంకి చెందిన బిఆర్ఎస్ బిజెపి నుండి కాంగ్రెస్‌లో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళినాయక్ డిసిసి అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో చేరారు.శుక్రవారం మహబూబాబాద్ జిల్లా గూడూ రు మండల గుండెంగా గ్రామానికి చెందిన బిజెపి బిఆర్ఎస్ పార్టీకి కార్యకర్తలు యువకులు రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరారు. బిఆర్ఎస్, బిజెపికి రాజీనామ చేసిన కార్యకర్తలు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చిన 18 నెలల కాలంలో ప్రజాపాలన సంక్షేమ పథకాలు చూసి ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు, ఎమ్మెల్యే మురళినాయక్ జన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో తేజవత్ ఉప్పు భూక్య ఈరు తేజవత్ రమేష్ బిక్కు బిక్షపతి ఆధ్వర్యంలో కార్యకర్తలకుపెద్ద ఎత్తున పార్టీ కండువా కప్పికోని పార్టీలోనికి ఆహ్వానించారు.మురళినాయక్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధి పథకాలను చూసి కాంగ్రెస్ పార్టీలో భారీగా కార్యకర్తలు చేరుతున్నారన్నారు. జిల్లా మండల నాయకులు మాధవపెద్ది రమేష్ చందర్‌రెడ్డి మాదవ పెద్ది ప్రదీప్ రెడ్డి చిట్టి వెంకన్న బీరం శ్రీపాల్‌రెడ్డి చీకటిశ్రీనువాస్ మాలు నాయక్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వ్యవస్థను విస్మరించింది



**ప్రజాపక్షం/ సిద్దిపేట ప్రతినిధి :** కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా పట్టించుకోవటం లేదని మాజీ మంత్రి హరీష్‌రావుఅన్నారు. కాంగ్రెస్ సర్కార్ విద్యాభివృద్ధికి ఒక్క రూపాయి కూడ ఇవ్వటి వరకు ఇవ్వలేదని విమర్శించారు. సిద్దిపేట జిల్లా చిన్నకోడూరు మండలం జిల్లా పరిషత్ పాఠశాలలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్‌తో కలసి కంప్యూటర్ ల్యాబ్‌ను మాజీ మంత్రి హరీష్ రావు ప్రారంభించారు. కెసిఆర్ హయాంలో ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసినట్లు తెలిపారు. విద్యార్థులకు పాత సన్నబియ్యంతో పాటు మధ్యాహ్న భోజన పథకం అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా విస్మరించినట్లు తెలిపారు. సిద్దిపేట జిల్లా పదవ తరగతి ఫలితాల్లో గత 8 ఏండ్లుగా వరుసగా ఒకటి, రెండు స్థానాల్లో ఉండేదని గుర్తుచేశారు. ప్రశాంతమైన వాతావరణంలో పాఠశాల కొనసాగుతున్నట్లు తెలిపారు.విద్యార్థులు బాగ చదువుకొని తల్లిదండ్రులకు, గురువులకు మంచి పేరు తేవాలన్నారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులన్నారు. విద్యార్థులు సోషల్ మీడియా,వాట్సాప్‌కు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు బంగారుబాట వేసుకోవాలని సూచించారు. విద్యార్థులు బాగా చదువుకొన్ని ఉన్నత శిఖరాలను అదిరోహించాలన్నారు. గత సంవత్సరం పదవతరగతి ఫలితాల్లో సిద్దిపేట జిల్లా 24 ర్యాంకు రావటం బాధాకరమన్నారు. విద్యార్థులకు దాతల సహకారంతో దుస్తులు పంపిణీ చేశారు. ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థులు చిన్ననాటి నుండి లక్ష్యాన్ని ఏర్పరచుకొని ..క్రమశిక్షణతో లక్ష్యసాధనకు కృషిచేయాలన్నారు. విద్యార్థులు బాగచదివి తల్లిదండ్రులకు,గురువులకు మంచి పేరు తేవాలని ఆకాంక్షించారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు రాధకిషన్‌శర్మ. నాయకులు శ్రీనివాస్. ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

**అమ్మవారి దయతో వర్షాలు సమృద్ధిగా కురిసి పంటలు బాగా పండాలి**

అమ్మవారి ఆశీస్సులతో వర్షాలు సమృద్ధిగా కురిసి, పంటలు బాగ పండాలని మాజీ మం త్రి హరీష్‌రావు అన్నారు. సిద్దిపేట జిల్లా పుల్లూరు గ్రామంలో ముస్నూరుకాపు సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన దుర్గామాత ప్రథమ వార్షికోత్సవం, పోచమ్మ బోనాల్లో హరీష్‌రావు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. రంగనాయక్‌సాగర్‌లో నీళ్లు సమృద్ధిగా ఉంటే పంట పోలాలకు ఇబ్బంది వచ్చేది కాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కాళేశ్వరం గేట్లు ఎత్తక నీళ్లు ఇవ్వటం లేదన్నారు. కెసిఆర్‌కు పేరు వస్తుందని కాళేశ్వరం గేట్లు తెరవటం లేదన్నారు. కెసిఆర్ ప్రభుత్వంలో సాగునీరు ఇచ్చామని గుర్తుచేశారు. అమ్మవారి దయతో దీవేనలతో అన్నింటి శుభం చేకూరాలన్నారు. ఈకార్యక్రమంలో మాజీ సుడా చైర్మన్ రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు భరోసా ఇవ్వకుండా కాంగ్రెస్ మోసం చేసింది



**ప్రజాపక్షం / నర్సంపేట :** కాంగ్రెస్ ప్రభుత్వం రైతు భరోసా ఇవ్వకుండా మోసం చేసిందని ఇచ్చిన హామిని తుంగలో తొక్కి ఎకరకు 19 వేల రూపాయలు రైతుకు బాకి పడిందని వరంగల్ జిల్లా నర్సంపేట మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ అన్నారు . శుక్రవారం నర్సంపేట మండలంలోని చిన్న గురిజాల గ్రామంలో ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గోని మాట్లాడారు . ఈ సందర్భంగా బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఎకరాకు 15 వేల పెట్టుబడి సహాయం అందిస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదన్నారు . కాంగ్రెస్ ప్రభుత్వం రైతు వ్యతిరేక ప్రభుత్వంగా మారిందని స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పాలని కోరారు . బిఆర్ఎస్ పార్టీ బలపర్చిన అభ్యర్థులకు అవకాశం కల్పించి ప్రభుత్వ వ్యతిరేకత చాటి కాంగ్రెస్ పార్టీ నాయకులకు బుద్ది చెప్పాలన్నారు . ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జి మోటూరి రవి ,బండారి రమేష్ ,గడ్డం రాజు ,అల్లి రవి ,దేవేందర్ ,బీమయ్య తదితరులు పాల్గొన్నారు .

## ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

**ప్రజాపక్షం/జయశంకర్ భూపాలపల్లి :** భూపాలపల్లి నియోజకవర్గంలోని అన్ని ఆలయాలను సిజీఎఫ్ నిధులతో అభివృద్ధి చేస్తామని, ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం భూపాలపల్లి మండలం ఆజంనగర్, గొల్లబుద్దారం గ్రామాలల్లో ఎమ్మెల్యే పర్యటించారు. ఆజంనగర్ గ్రామంలో రూ.10 లక్షలతో శ్రీ శివ కేశవస్వామి దేవాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం గొల్లబుద్దారం రూ.50 లక్షలతో శ్రీ రామాలయంలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గొల్లబుద్దారంలో మాట్లాడుతూ, దేవాలయాల అభివృద్ధికి ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. నియోజకవర్గంలో అన్ని ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తానని ఎమ్మెల్యే చెప్పారు. భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పనులను చూసి ఓర్వలేకనే మాజీ ఎమ్మెల్యే తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం రామాలయంలో ఎమ్మెల్యే మొక్కను నాటి నీరు పోశారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి తహసిల్దార్ శ్రీనివాసులు, ఆర్డిఓ నెంబర్ సుంకరి రామచంద్రయ్య, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## సమస్యల సాధన కోసం ఏకం కావాలి



**ప్రజాపక్షం/కమలాపూర్ :** రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయ సమస్యల సాధనకై ఉపాధ్యాయులు అందరూ సంఘాలకు అతీతంగా ఏకం కావాలని ఎస్టీయూ రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ ఆట సదయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఎస్టీయూ కమలాపూర్ మండల శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ మండలంలో వివిధ పాఠశాలల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సదయ్య మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావలసిన పీఆర్సీ, డీఏలు, పదవీ విరమణ పొందిన వారికి అందవలసిన ఆర్థిక ప్రయోజనాలు ఏళ్లుగా పెండింగ్ లో ఉన్నాయని,గత ప్రభుత్వం మాదిరిగానే ఈ ప్రభుత్వం కూడా సమస్యలు పరిష్కరించటంలో తాత్సారం చేస్తోందని అన్నారు. పదవీ విరమణ ప్రయోజనాలు రాక అనేక మంది మానసిక వేదన అనుభవిస్తున్నారని, పీఆర్సీ, డీఏలు సకాలంలో ఇవ్వక ఉపాధ్యాయులు పెరిగిన ఖర్చుల భారం తట్టుకోలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ సీపీఎస్ రద్దు చేస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, హెల్త్ కార్డ్ ల అమలు కోసం వెంటనే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. జిల్లా అధ్యక్షుడు కామగోని రాంబాబు మాట్లాడుతూ పాఠశాలల్లో పర్యవేక్షణ కోసం ఉపాధ్యాయులను పర్యవేక్షణ అధికారులుగా నియమించాలని, ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వేముసూరి రాంబాబు, కమలాపూర్ మండల అధ్యక్షుడు కృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి వీర బ్రహ్మేంద్ర చారి తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు టై బెల్టులు

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై బెల్టులతో పాటు షులు వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలోని నారక్కపేట గ్రామంలో బిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు బానోతు సారంగపాణి అందించారు. బానోతు సారంగపాణి మాట్లాడుతూ ప్రభుత్వ విద్యను ప్రోత్సహించటంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని కోరారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు జి.సదానందం ,సిఆర్పి రాజేందర్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఓదెల రవి ,మామిండ్ల మోహన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు .

## మృతుల కుటుంబాలకు పరామర్శ

**ప్రజాపక్షం/గూడూరు;** శుక్రవారం హైదరాబాద్ లోని ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్డుపై జరిగిన ఘెర రోడ్డు ప్రమాదంలో మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలం మర్రిమిట్ట గ్రామపంచాయతీ తోట దసురు తండా మాజీ టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు గుగులోత్ జనార్దన్ తోట దసురు మృత దేహలను హైదరాబాదులో మానుకోట బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు మాజీ ఎంపి మాలోత్ కవిత శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు.తోట దశు తండాకు చెందిన గుగులోత్ జనార్దన్ పోట్టకూటి కోసం హైదరాబాద్‌లోని మొయినాబాద్ గ్రీన్ వాలి రిసార్ట్ లో పనిచేస్తున్నారు.గురువారం ఆదిభట్ల ఔటర్ రింగ్ రోడ్డుపై ఘూర రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం ఆకుటుంబిఅలకు తీరని లోటని ఆమే అన్నారు.వారి కుటుంబానికి అన్ని విధాలుగా అండగా ఉంటామని మాలోత్ కవిత హామి ఇచ్చారు. వారి కుటుంబాలను ఓదార్చారు.

## సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టర్‌కు అభినందనలు

**ప్రజాపక్షం–/జనగామ :** సిపిఎం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కలెక్టర్‌ను అభినందించారు. అభ్యసన సామర్థ్యాల పెంపులో దేశంలోని 50 జిల్లాలో జనగామకు చోటు దక్కడం అభినందనీయమని,కలెక్టర్ రిజ్వాన్ బాష చేసిన కృషి ఎనలేనిదన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్ రిజ్వాన్ బాష షేక్‌ను కలిసి సత్కరించారు. పట్టణంలోని సర్వే నెంబర్ 301,302 హైదరాబాద్ రోడ్డులో గల మూడు ఎకరాల ప్రభుత్వ భూమి, సర్వే నెంబర్ 394,396లో గల చెరువు శిఖం 24 గుంటల భూమి రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించుకొని ప్లాట్లుగా మార్చి విక్రయిస్తున్నారని, ఎఫ్‌టిఎల్, బఫర్ జోన్లలోనూ హద్దులు నాటి ప్రభుత్వ భూములను కాపాడాలని కోరారు. సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బొట్ల శేఖర్, జిల్లా కమిటి సభ్యులు బూడిద గోపి, జోగు ప్రకాష్ పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయం

**ప్రజాపక్షం/పరకాల :** కొద్దిరోజుల్లో జరగనున్న ఎంపీటీసీ జడ్పీటీసి ఎన్నికలలో అధికార కాంగ్రెస్ పార్టీకి తెలంగాణ ప్రజలు కర్రు కాల్చి వాత పెట్టడం ఖాయమనిపరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శుక్రవారం పరకాల పట్టణంలోని పద్మశాలి భవన్ లో నియోజకవర్గంలోని పరకాల,నడికూడ మండలాలకు చెందిన ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. సమావేశానికి మాజీ ఎమ్మెల్యే చల్ల ధర్మారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. అసెంబ్లీ ఎన్నికలు జరిగిన వెంటనే తెలంగాణలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే బిఆర్ఎస్ పార్టీకి తీవ్రమైన నష్టం జరిగేదని, ఇప్పుడు అదే నష్టం కాంగ్రెస్ పార్టీకి జరుగుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు వల్లమాలిన హామీలు ఇచ్చిందని, వాటిని తీర్చలేక నానా తంటాలు పడుతుందని మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి తీవ్రంగా విమర్శించారు.తెలంగాణ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం మినహా ఏ ఒక్క హామీని తీర్చింది లేదని ఆయన మండిపడ్డారు. పరకాల, నడికూడ మండలాలకుచెందిన అధ్యక్షులు దురిశెట్టి చంద్రమౌళి, చింతి రెడ్డి మధుసూదన్ రెడ్డి తో పాటుగా పార్టీ ముఖ్య నాయకులు మేడిపల్లి శోభన్‌బాబు,సాంబరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,సారంగపాణి, మాజీ ప్రజా ప్రతినిధులు మాజీ చైర్మన్లు తోపాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 36మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు

**ప్రజాపక్షం/హనుమకొండ:**పేదవాడిసొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం సాకారం చేసిందని, అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ ఇల్లు కేటాయిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే,విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు అన్నారు. పేదవారి సొంతింటి కల నెరవేర్చాలనే లక్ష్యంతో హన్మకొండ అంబేద్కర్ భవన్ నందు వర్ధన్నపేట నియోజకవర్గం పరిధిలోని 1, 2,3,43, 44, 45, 46,55,56,64,65,66 డివిజన్ల పరిధిలోని ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సుమారు 137 మందికి మంజూరు పత్రాలను నగర మేయర్ గుండు సుధారాణితో కలిసి వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు శుక్రవారం అందజేశారు. అనంతరం కాజీపేట మండల పరిధిలోని




కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 36 మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే నాగరాజు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 22వేల 500కోట్లతో 4లక్షల 50వెల ఇళ్ల నిర్మాణం చేపట్టిందని తెలిపారు.అందులో భాగంగా వర్ధన్నపేట నియోజకవర్గంలో 175కోట్లతో 3వేల 500ఇల్లు నిర్మించబోతున్నట్లు వెల్లడించారు. ఇందులో ఒక్కో ఇంటికి 5లక్షల చొప్పున 4 విడతలలో నేరుగా లబ్ధిదారు ఖాతాలలో జమ చేయనున్నట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా, అత్యంత పారదర్శకంగా జరిగిందని అన్నారు. అధికారులు గ్రామాలలో లబ్ధిదారులను, గ్రామస్తులను వెంట పెట్టుకొని ఒకటికి రెండుసార్లు సర్వే చేసి ఎంపిక చేశారని అన్నారు. నియోజకవర్గంలో మొత్తం 20వేల దరఖాస్తులు వస్తే 8వేల మందిని అర్హులుగా గుర్తించారని తెలిపారు. మొదటి విడతలో రాని వాళ్లకు రెండవ విడతలో అవకాశం వస్తుందని వివరించారు. ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని హామీ ఇచ్చారు.

# పేకాటలో మొదటి స్థానం అభివృద్ధిలో అఖరి స్థానం

**ప్రజాపక్షం/ఏటూరునాగారం:**ఏటూరునాగారం మండల కేంద్రంలో బిజెపి దళిత మోర్చా రాష్ట్ర దళిత అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత మాట్లాడుతూ పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పేకాటలో తెలంగాణ రాష్ట్రంలో ములుగు జిల్లా మొదటి స్థానంలో ఉండడానికి కాంగ్రెస్ నాయకులతో మంత్రి ప్రయత్నం చెయ్యడం మంచిదే కానీ ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్ ఆమోదం కోసం ప్రయత్నం చెయ్యకపోవడం బాధాకరమని అన్నారు. అదేవిధంగా బడుగు బలహీన వర్గాల రైతుల కోసం రెవెన్యూ డివిజన్ కోసం బిజెపి ఆధ్వర్యంలో పోరాటం చేసి సాధించినప్పటికి నాటి ప్రతిపక్ష ములుగు ఎంఎల్ఏ నేటి తెలంగాణ పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఉత్తరం ఇస్తే వచ్చిందని చెప్పిన నాయకురాలు వచ్చిన రెవెన్యూ డివిజన్ ఎందుకు అడ్డుకుంటున్నారో పాలాభిషేకం చేసిన ఏజెన్సీ ప్రాంత కాంగ్రెస్ నాయకులు ఈ ప్రాంత ప్రజలకు చెప్పాలని అన్నారు. అదేవిధంగా ఇప్పటికైనా తాడ్వాయి, మంగపేట, ఏటూరునాగారం, వాజేడు, కన్నాయిగూడెం, వెంకటాపురం మండలాల మేధావులు పత్రిక మిత్రులు ప్రజా సంఘాల నాయకులు ప్రతి ఒక్కరు ఆలోచించండని, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ములుగు నియోజకవర్గంలో పేకాట క్రీడాకారులకు ఇచ్చిన విలువలు ఓట్లు వేసి గెలిపించిన ఆదివాసీ దళిత బహుజన వర్గాల నిరుపేదలకు ఇవ్వకపోవడం వలనే ఇందిరమ్మ ఇండ్ల కోసంఆత్మహత్యలుచేసుకుంటున్నారని అన్నారు. ఇప్పటికైనా ఏజెన్సీ ప్రాంత బడుగు, బలహీన వర్గాల ప్రజలు ఆలోచించాలన్నారు. ఏటూరునాగారం రెవెన్యూ డివిజన్తో పాటు దేవాదుల లిఫ్ట్ ఇరిగేషన్ నుండి మన మండలాలకు నీళ్లు వచ్చే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చిసాగు,తాగునీరు తెప్పిస్తానని బిజెపి దళిత మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి జాడి రామరాజు నేత అన్నారు.

# సిపిఐ నాయకులు గువ్వల చంద్రయ్య మృతి

**ప్రజాపక్షం/జనగామ:** జనగామ పట్టణంలోని సాయినగర్‌కు చెందిన సిపిఐ నాయకులు గువ్వల చంద్రయ్య మృతి పార్టీకి తీరని లోటని సిపిఐ పట్టణ కార్యదర్శి సొప్పరి సోమయ్య అన్నారు. ఆనారోగ్యంతో గువ్వల చంద్రయ్య మృతి చెందగా మృతదేహంపై ఎర్ర జెండా కంపి సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా సోమయ్య మాట్లాడుతూ గువ్వల చంద్రయ్య పార్టీలో నిబద్ధత కలిగిన కార్యకర్తగా, నాయకుడిగా పనిచేశాడన్నారు. వారి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. పరమార్శించిన వారిలో పుప్పాల ఐలయ్య, ఊదరి వెంకటాద్రి, బొడిగే వీరస్వామి, ఐలయ్య, కందుల యాదలక్ష్మి పాల్గొన్నారు.

# రైతులను ఆగం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం



**ప్రజాపక్షం/పాలకుర్తి:** వానాకాలం రైతుల పంటలకు నీరందించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆగం చేస్తుందని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. వానాకాలం పంటలకు దేవాదుల నీళ్ల కోసం రైతులకు భరోసాగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు శాతాపురం, ఈరవెన్ను, కోతులబాధ, గూడూరు వరకు పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూడు రోజులలో కాలువలకు దేవాదుల నీళ్లు ఇవ్వకపోతే సీఎం రేవంత్‌రెడ్డి ఇంటి ముందు రైతులతో మహాధర్నా కార్యక్రమం నిర్వహిస్తానని చెప్పారు. ఇప్పటికైనా కాలయాపన చేయడం మానుకోవాలన్నారు. ఘనపూర్ రిజర్వాయర్ 4ఎల్ మెయిన్ కాలువ ద్వారా గోదావరి జలాలతో పాలకుర్తి, గూడూరు, తిరుమలగిరి, శాతాపురం బమ్మెర, చెన్నూరు, మంచుప్పుల, శాతాపురం, లక్ష్మి నారాయణపురం, విస్నూర్, వల్మిడి చెరువులు నింపవచ్చన్నారు. ఆయన వెంట బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, తదితరులున్నారు.

# సిపిఎం శ్రేణులు సన్నద్ధం కావాలి

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:**ప్రజా సమస్యల పరిష్కారం కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రతి గ్రామ పంచాయితీలో ప్రాతినిథ్యం ఉండేలా సర్పంచ్‌లు, ఎంపీటీసీలు వార్డు మెంబర్లు అత్యధిక స్థానాలు గెలుపొందేలా స్థానిక ఎన్నికలకు పార్టీ శ్రేణులు సన్నద్ధం కావాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి రాజు పిలుపునిచ్చారు. మండలంలోని తమ్మడపల్లి జి గ్రామంలో సీపీఎం పార్టీ మండల కమిటి సమావేశం ముక్కెర గంగరాజు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రాజు హాజరై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలను సకాలంలో నిర్వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం తగదన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అనునిత్యం ప్రజల కోసం పోరాడుతున్న సీపీఎం పార్టీ ప్రతి గ్రామ పంచాయితిలో, మండల సభలో, జిల్లా వ్యాప్తంగా ప్రాతినిధ్యం ఉండేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని, ప్రజల్లోకి వెళ్లి పనిచేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు రాపర్తి సోమయ్య, జిల్లా కమిటి సభ్యురాలు ఎండీ షబానా, పార్టీ మండల కార్యదర్శి గుండెబోయిన రాజు, మండల కమిటి సభ్యులు కాట సుధాకర్, వడ్లకొండ సుధాకర్, అజయ్, యాకయ్య, గ్రామ సీనియర్ నాయకులు సోమయ్య, తదితరులు పాల్గొన్నారు.

# నియామకంపై కృతజ్ఞతలు

**ప్రజాపక్షం/ములుగు** ః జాతీయ మానవ హక్కుల కమిటీ ములుగు జిల్లా చైర్మన్‌గా తాండూరి శ్రీధర్‌ను ఎన్‌హెచ్‌ఆర్‌సి జాతీయ చైర్మన్ డాక్టర్ మహ్మద్ యానిస్ ఆదేశానుసారం రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్ రెడ్డి, ములుగు జిల్లా చైర్మన్‌గా తాండూరి శ్రీధర్‌ను నియమించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో ఇచ్చిన బాధ్యతను సంస్థ విధి విధానాల ప్రకారం సద్వినియోగం చేసుకుంటానని, తన నియామకానికి సహకరించిన జాతీయ చైర్మన్ మహ్మద్ యాసిన్‌కు, రాష్ట్ర చైర్మన్ బద్దిపడగ శ్రీనివాస్‌రెడ్డికి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహిపాల్, చల్లూరి మహేందర్, తన నియామకానికి సహకరించిన నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# మాజీ ఎంపిటిసిపై కాంగ్రెస్ నాయకుడు దాడి

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని పాత బ్రాండి షాపు సమీపంలో భూవివాదం గత కొద్ది రోజులుగా జరుతున్న క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు గ్రామపెద్దల సమక్షంలో మాట్లాడుకోవాలని సూచించగా ఇరువురు యాభై వేల రూపాయల డిపాజిట్ పెట్టి పంచాయితీ తీర్మాణానికి కూర్చున్నా భూవివాదం పరిష్కారం కాకపోవడంతో యాకూబ్ అనే వ్యక్తి అక్రమంగా ఇట్టి భూమిలో గోడ నిర్మాణం చేస్తున్నాడని స్థలం మీదకు వెల్లగా స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు మాజీప్రజాప్రథినిది తమ్ము డు జంగా రాఘవరెడ్డి అండదండలతో ఒక ధళిత మహిళా అని చూడకుండా తనపై దాడిచేయడం సరైంది కాదని మాజీ ఎంపిటిసి బత్తుల జ్యోతి విలేకరుల సమావేశంలో తెలిపారు.భూవివాదం పరిష్కారం కోసం తన భర్త కూడా పరిష్కారం కోసం కృషిచేసి చనిపోయాడని నావద్ద భూమికి సంబందించిన ప్రతులు నావద్ద ఉన్నాయని స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినా పట్టించుకోవడంలేదని తనపై అధికార పార్టీకి చెందిన నాయుకుని తమ్మడు ఒక మహిళా అని చూడకుండా నాపై దాడిచేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆరోపిస్తున్నారు.

## దాడి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

బిఆర్ఎస్ పార్టీ మండల ఇంచార్జ్ ఇట్టబోయిన భూపతి రాజు.మాజీ ఎంపిటిసి బత్తుల జ్యోతి భూవివాదంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీప్రజాప్రథినిధి తమ్ముడు జాంగారాఘవరెడ్డి అండదండలతో రెచ్చిపోయి ఒకమహిళా అనిచూడకుండా దాడిచేయడం సరైంది కాదని తక్షణమే అతనిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను కోరడం జరిగింది. సలీ మాలక్ దంపతులపై కేసు నమోదు ఎస్సై సురేష్. వేలేరు మండలకేంద్రంలోని పాత బ్రాండ్ షాప్ సమీపంలో భూవివాదంలో మాజీఎంపిటిసి బత్తుల జ్యోతిపై ఎండి సలీమాలిక్ దంపతులు దాడిచేసిన క్రమంలో స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు మేరకు అతని కేసు నమోదు చేయడమేకాకుడా ఇరువురిపై దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నామని ఎస్సై ఎ సురేష్ తదితరులు తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ




**ప్రజాపక్షం/కమలాపూర్ ః** మండలంలోని ఉప్పల్ ప్రభుత్వ పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న బాల, బాలికలకు కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్నిపురస్కరించుకోని మోడీ గిఫ్ట్ అనే కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు 38 సైకిళ్ళు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కమలాపూర్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ... పదవ తరగతి విద్యార్థులకు స్పెషల్ క్లాస్ లకు అటెండ్ కావడానికి ఇబ్బంది పడకుండా ఉండటానికి బండి సంజయ్ ఆలోచన మేరకు సైకిళ్ళు పంపిణీ చేయడం జరుగుతుందని అన్నారు. రానున్న పదవ తరగతి పరీక్షల్లో 10/10 మార్కులు సాధించాలని, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ గ్రామ పంచాయతీ కార్యదర్శి, పాఠశాలల ఉపాధ్యాయుల బృందం, పిల్లల తల్లిదండ్రులు, బిజెపి పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు బండారి సుధాకర్, మండల యువ నాయకులు పసునూటి రాణా ప్రతాప్, తూర్పాటి భాస్కర్, మాజీ వార్డు సభ్యులు చిట్టి సుందరయ్య, పోతిరెడ్డి శంకర్, దండవేణి శ్రీనివాస్, మేడిపల్లి శంకర్, దండవేణి శ్రీనివాస్, మేడిపల్లి రాజు, ర్యాకం సుధాకర్, పోలు లింగన్న, దండవేణి బిక్షపతి, బండారి శ్రీనివాస్, బచ్చలి అంజయ్య, బ్రహ్మం తదితర బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాబోయే ఎన్నికల్లో బిఆర్ఎస్ అంటే ఎంటో చూపిస్తాం



**ప్రజాపక్షం/టేకుమట్ల:** రాబోయో స్థానిక సంస్థల ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అంటే ఎంటో చూపిస్థామని ప్రజల మన్నన బిఆర్ఎస్ పార్టీకే ఉందని బిఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు మహమ్మద్ అక్రమ్ అన్నారు. ఈ సందర్భంగా మండల కేంద్రంలో యూత్ అధ్యక్షుడు విలేకర్ల సమావేశం ఏర్పటుచేసి వారు మాట్లాడుతూ వ్యక్తిగత విమర్శలు చేసి దాగజారుడు రాజకీయాలకు పాల్పడుతున్నది కాంగ్రెస్ పార్టీ అని విమార్శించారు.ప్రజల సమస్యలతో బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తూ బలే వ్యాపారం చేస్తున్నది మీరే అని ఏ పని లేని మీ ఎమ్మెల్యే మూడు సార్లు ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి డబ్బులు ఎక్కడి నుంచి వచ్చాయో మీరే సమాధానం చేప్పాలని డిమాండ్ చేశారు.మా నాయకుని గురించి మాట్లాడే మీ స్థాయి కాదని ఇంకోసారి మా నాయకుల గురించి మాట్లాడుతే మా బిఆర్ఎస్ పార్టీ నుంచి తగిన గుణపాఠం చేప్పక తప్పదన్నారు. గండ్ర వెంకటరమణారెడ్డి భూపాలపల్లి నియోజకవర్గాన్ని తన కుటుంబంగా భావించి ప్రతి మండలంలోని గ్రామాలను అభివృద్ధి చేశాడని అన్నారు. యూత్ నాయకులు నానవేని కుమార్,బోండ్ల ప్రభాకర్,చేలకాని రాకేష్,గొల్లపెల్లి జగదీష్,రాజ్‌కుమార్,బందెల శ్రావణ్,మచ్చ శ్రీకాంత్,,నరేష్,కార్తీక్ ,నాగరాజు పాల్గోన్నారు.

## ప్రజల ఆలోచనలే ప్రభుత్వ నడవడి

**ప్రజాపక్షం/చిట్యాల:** ప్రజల ఆలోచనలే ప్రభుత్వ నడవడికగా ప్రభుత్వ పాలన కొనసాగిస్తున్నామని, మహిళలు లేకుండా సమాజంలో సృష్టి లేదని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు. శుక్రవారం చిట్యాల మండల కేంద్రం లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో గ్రామీణ అభివృద్ధి శాఖ, సెర్ప్ అధ్వర్యంలో భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర సత్యనారాయణ రావు అధ్యక్షతన జరిగిన ఇందిరా మహిళా శక్తి సంబురాల కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సీతక్క పాల్గొని మాట్లాడుతూ, కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళల ఆర్థికా భివృద్ధికి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని అన్నారు. మహిళలు సరికొత్త ఆలోచనలతో నూతన వ్యాపారాలు చేపట్టి అభివృద్ధి చెందాలని సూచించారు. మహిళలు తమ ఆలోచనలను ప్రభుత్వంతోపంచుకోవాలని ఆ ఆలోచనలకు ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని వ్యాపారులుగా ఎదగాలని ఆకాంక్షించారు. మహిళలకు పొదుపు సంఘాల ద్వారా వడ్డీ లేని రుణాలను అందజేస్తున్నామని, ప్రతి ఒక్కరు మహిళా సంఘాలలో సభ్యులుగా ఉండాలని తెలిపారు. మహిళలు లేకుంటే సమాజం లేదని, ఆనాటి తరం ఉక్కు మహిళా ఇందిరమ్మ పాకిస్థాన్ ను గజ గజ వణికించిందని స్పష్టం చేసారు. ఇందిరమ్మ మహిళా సంఘంలో సభ్యులుగా వుండడం వల్ల వడ్డీ లేకుండానే బ్యాంకుల ద్వారా రుణాలు అందిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో పేదరికం వుండొద్దు అంటే మహిళల చేతిలో ఎప్పుడూ డబ్బులు ఉండాలని భావించిన ప్రభుత్వం రాష్ట్ర రాజధాని శిల్పా రామంలో 300 కోట్లు తో నిర్మించిన స్టాల్ లో మహిళలు తయారు చేసిన వస్తువులను విక్రయించేందుకు దుకాణాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇల్లు కట్టుకోవడానికి డబ్బులు ఇచ్చి ఆ ఇంటికి ఓనర్ ను మహిళను చేస్తున్నామని అన్నారు. సంగంలో సభ్యులుగా ఉన్న మహిళ మహిళ మరణిస్తే రుణమాఫీ చేస్తున్నామని తెలిపారు. 60 ఏళ్ల దాటిన మహిళలను కూడా సంఘం లో సభ్యులుగా చేర్పిస్తున్నామని, అలాగే తల్లిదండ్రులు లేని 16 సంవత్సరాలు నిండిన యువతులను సంగంలో చేర్చుతున్నామని తెలిపారు.

# పదేళ్లల్లో ఒక్క రేషన్‌కార్డూ ఇవ్వలేదు..

### ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**ప్రజాపక్షం/జయశంకర్‌భూపాలపల్లి:** పదేళ్లు రాష్ట్రాన్ని పాలించినోళ్లు ఒక్కటంటే ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ఆరోపించారు. భూపాలపల్లి నియోజకవర్గం గణపురం మండలం చెల్పూర్ గ్రామంలో నిర్వహించిన కొత్త రేషన్ కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించిన శిలా ఫలకాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాష్ట్రాన్ని గత పదేళ్లు పాలించినోళ్లు ఒక్క రేషన్ కార్డు ఇవ్వకపోగా, పేదలను నిరుపేదలుగా మార్చిన ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వంకే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. పేదలకు కూడా సన్నబియ్యం అందించాలన్న ఉద్దేశంతో దేశంలో ఎక్కడాలేని విధంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టినట్లు ఎమ్మెల్యే వివరించారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఒక్క రేషన్ కార్డు కాని, ఒక్క కిలో సన్న బియ్యం కాని ఇవ్వలేదన్నారు. అనంతరం కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు ఎమ్మెల్యే మంజూరీ పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పలువురు జిల్లా అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సొత్తు రికవరీ.. పోలీసులకు అభినందన



**ప్రజాపక్షం/నెక్కొండ:** వరంగల్ జిల్లా నెక్కొండ మండల కేంద్రంలో జూన్ 26 మధ్యాహ్నం విద్యోదయ పాఠశాల దగ్గరలో బందారు కొమురయ్య ఇంట్లో వెండి, బంగారు, ఆభరణాలు దొంగలించబడయ్ నాటి నుండి నెక్కొండ పోలీసులు, వరంగల్ క్రైమ్ పోలీసులు, సంయుక్తంగా కేసు దర్యాప్తు చేస్తూ ఈరోజు దొంగను పట్టుకొని సొమ్ము రికవరీ చేశారు. ఏసిపి రవీందర్ రెడ్డి చెప్పిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. బందారు కొమురయ్య ఇంట్లో దొంగలించిన దొంగ నల్గొండ జిల్లా, చిట్యాల మండలం, నేరేడు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ బీరు రమేష్ బాబు 32 సంవత్సరాలు గల పద్మశాలి కులానికి చెందిన ఇతను తల్లి చిన్న తనంలోనే చనిపోవడంతో తండ్రి సూరత్ వెళ్లిపోవడంతో చిన్నతనం నుండి జులాయిగా తిరుగుతూ చెడు సవాసాలకు అలవాటు పడి దొంగతనాలు చేస్తూ జీవించసాగాడు. ఇతను పాత నేరస్తుడే గతంలో నల్లగొండ జిల్లా టూ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆరు దొంగతనాలు, హయత్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఒక దొంగతనం చేసినాడు, నేరస్తుని వద్ద నుండి బంగారు ఆభరణాలు వెండి అభరణాలను బాధితుడు బందారు కొమురయ్య కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు, నేరస్తుడిని రిమాండ్ కు తరలించడం జరిగిందని ఏసిపి రవీందర్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ, ఈ కేసు ఛేదించడంలో వరంగల్ క్రైమ్ ఏసిపి సదయ్య, సీఐ బాలాజీ వరప్రసాద్ సిసిఎస్ వరంగల్, ఎస్సై సిసిఎస్ ప్రమోద్ లపాటు క్రైమ్ కానిస్టేబుళ్లు మున్నా, వేణుగోపాల్, జంపయ్య, శ్రీనివాస్, నెక్కొండ ఎస్సై మహేందర్, హెడ్ కానిస్టేబుల్ మహమ్మద్ అక్బర్ పాషా, బి.రమేష్, సాంబయ్య, స్వామి లను ఏసీపీ రవీందర్ రెడ్డి అభినందించారు. వరంగల్ సిపి ఆదేశాల మేరకు భూ తగాదాలు, సివిల్ కేసుల్లో పోలీసులు జోక్యం చేసుకోకుండా, ప్రజల ఆస్తులను, ప్రాణాలను కాపాడడంలో ముందుండాలని తెలపడంతో, ఈ కేసును ఇంత త్వరగా ఛేదించినట్లు నర్సంపేట డివిజన్ లో ఇది రెండవ కేసు అని అతి తక్కువ సమయంలో దొంగలను గుర్తించి సొమ్ము రికవరీ చేశామని ఆయన తెలిపారు. సిఐ సన్యాసిల శ్రీనివాస్, ఎస్సై మహేందర్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా కృషి చేయాలి

**ప్రజాపక్షం/ తొర్రూరు :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు, పాలకుర్తి నియోజకవర్గ ఇన్‌చార్జ్ హనుమాండ్ల ఝాన్సీరెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని చెర్లపాలెం గ్రామంలో ఎంపీటీసీ క్లస్టర్ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. గ్రామస్తులు ఝాన్సీరెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పని చేసిన కార్యకర్తలందరికి పదవులు వెతుక్కుంటూ వస్తాయని ఎవరు కూడా నిరుత్సాహపడవద్దన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పరిపాలన సాగిస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఉందని చెప్పారు. నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో అన్ని సర్పంచ్, ఎంపీటీసీ, జెడ్పీటీసీ స్థానాల్లో కాంగ్రెస్‌ను అత్యధిక మెజార్టీతో గెలిపించి పాలకుర్తిని కాంగ్రెస్ కంచుకోటగా నిలపాలని అభ్యర్థించారు. సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై పార్టీ శ్రేణులు గ్రామాల్లో విస్తృత ప్రచారాలు నిర్వహించాలన్నారు. ప్రజా వ్యతిరేకతతో ఓడిపోయిన బీఆర్ఎస్ నేతలు విమర్శలు చేయడం సరికాదన్నారు. కాంగ్రెస్‌కు వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేని బీఆర్ఎస్ నేతలు పాదయాత్రలు చేస్తున్నారని, పాదయాత్రలు చేసినా గెలిచేది, నిలిచేది కాంగ్రెస్ పార్టీయేనని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేకు, తనకు మధ్య విభేదాలు సృష్టించాలని గులాబీ నేతలు యత్నిస్తున్నారని, తాము అత్తా కోడలు లా కాకుండా తల్లి బిడ్డల్లా ఉంటామని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదం ఉన్నంత వరకు తనను ఏమి చేయలేరని అన్నారు. చెర్లపాలెం గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ఠాపన, ఆంజనేయస్వామి ఆలయ నిర్మాణానికి పూర్తిగా సహకరిస్తానని, చెర్లపాలెం, గోపాలగిరి గ్రామాలు తనకు రెండు కండ్ల లాంటివని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్అధ్యక్షుడు జాటోతు హామ్యానాయక్, మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, పట్టణ అధ్యక్షుడు సోమ రాజశేఖర్, మండల కో ఆర్డినేటర్లు ఎర్రబెల్లి రాఘవరావు, జాటోతు నెహ్రూనాయక్, చెర్లపాలెం ఎంపీటీసీ క్లస్టర్ కో ఆర్డినేటర్ పెరటి యాకూబ్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు ధరావత్ రాజేశ్‌నాయక్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్, బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు పింగిలి ఉష, ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు జాటోతు రవినాయక్, గోపాలగిరి గ్రామ ఇన్‌చార్జ్ మల్లారెడ్డి, స్థానికనాయకులు అనుమాండ్ల దేవేందర్‌రెడ్డి, గోపాల్‌రెడ్డిఉన్నారు.

## దాశరథి జయంతి సందర్భంగా పద్య పఠన పోటీలు

**ప్రజాపక్షం/నెక్కొండ:** ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రస్తుత మానుకోట జిల్లాలోని చిన్న గూడూరులో జన్మించిన దాశరథి కృష్ణమాచార్యులు గొప్ప కవిగా ఎదిగారని ఆయన జయంతిని పురస్కరించుకొని చక్రవర్తుల రాధాకృష్ణ సాహితీ వేదిక వరంగల్ వారి ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా నెక్కొండ మండలంలో వివిధ పాఠశాలల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు పద్య పఠన పోటీలు స్థానిక హై స్కూల్ ఇన్చార్జ్ ప్రధానోపాధ్యాయులు శ్రీదేవి అధ్యక్షతన ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారిని రత్నమాల పాల్గొని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మన మాతృభాష తెలుగే అయినా తెలుగులో పద్యాలు పఠనాలు చేయాలంటే చాలా క్లిష్టంగా ఉంటాయని వాటిని మనం సునాయాసంగా మాట్లాడగలిగి చదవగలిగినాడే నిజమైన తెలుగు వారం అవుతామని, పద్యాల్లోని భావాలను అర్థమయ్యే ఉత్సాహం ఉన్న మనందరికీ ఈ పద్యాలు ఎంతో ఉపయోగపడతాయని ఆమె అన్నారు. పద్య పఠనాలు నిత్యం చదవడం వల్ల జ్ఞాపకశక్తి కూడా పెరుగుతుందని ఆమె అన్నారు. జిల్లా తెలుగు భాష ఉపాధ్యాయ సంఘం అధ్యక్షులు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ మధురమైనది మన తెలుగు భాష అని ఈ భాషను మరిచి పోకూడదని దీనిలోని పరిజ్ఞానాన్ని మనం ఆస్వాదించాలని తెలుగు భాష పట్ల మక్కువ పెంచుకోవాలని విద్యార్థిని విద్యార్థులకు పిలుపునిచ్చారు. ఈనెల 21న మండల స్థాయిలో ఎంపికైన విద్యార్థిని విద్యార్థులను జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు హాజరుకావాలని సూచించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంఇఓ రత్నమాల చేతుల మీదుగా బహుమతి ప్రధానం చేశారు.

## వైద్య ఖర్చులకు ఆర్థిక సహాయం



**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన చెవుల ప్రవీణ్ అనారోగ్యంతో ఆసుపత్రిలో చేరగా కోడూరు శివకుమార్ గౌడ్ విషయం తెలుసుకుని ఆర్వీఎం ఆసుపత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తాను అండగా ఉన్నాని మనోధైర్యం చెప్పి వైద్య ఖర్చులకు గాను రూ.5వేల ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది. అనంతరం బాధిత కుటుంబ సభ్యులు శివకుమార్‌గౌడ్‌కు కృతజ్ఞతలు తెలిపారు. పరామర్శించిన వారిలో వంచ వెంకటరెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, కనకరాజు, తదితరులు పాల్గొన్నారు.

## హత్యకు గురైన మతి స్థిమితం లేని వ్యక్తి

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో ఓ మతిస్థిమితం లేని వ్యక్తి హత్యకు గురయ్యాడు. యాదాద్రి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామానికి చెందిన బత్తుల రాజిరెడ్డి (50) గత 25 ఏండ్ల కిందట బతుకుదెరువు కోసం మండల కేంద్రానికి వచ్చాడు. పలు హోటళ్లలో పనిచేస్తూ జీవనం సాగించాడు. ఈ మధ్య పూర్తిగా మతిస్థిమితం కోల్పోయాడు. ఈ మేరకు శుక్రవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు అతను నిద్రిస్తున్న సమయంలో అతని తలపై బండరాయితో బాది హత్య చేశారు. బాధితుల ఫిర్యాదు మేరకు ఎస్ఐ హమీద్ కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. సంఘటన స్థలాన్ని సీఐ అబ్బయ్య సందర్శించారు. హంతకులు ఎవరో గుర్తించే పనిలో పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు.

## యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

**ప్రజాపక్షం/రేగొండ :** యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకొని ఆర్థికంగా ఎదగాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శుక్రవారం రేగొండ మండల కేంద్రం లోని పోలీస్ స్టేషన్ పక్కన ముదురుకోళ్ల సుధాకర్ కి చెందిన నూతన బేకరి ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు హాజరై ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ, యువత స్వయం ఉపాధి మార్గాలను ఎంచుకోవాలని సూచించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే గ్రూపు ఫోటో దిగారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ గుటోజు కిష్టయ్య, రేగొండ పిఏసిఎస్ చైర్మన్ నడిపెల్లి విజ్ఞాన్ రావు, ఎన్ఎస్ఆర్ సంస్థల చైర్మన్ నాయినేనిసంపత్ రావు, నాయకులు నర్సయ్య, పున్నం రవి, పట్టెం శంకర్, పలువురు నాయకులు ఉన్నారు.

## భద్రకాళీ ఆలయంలో ప్రసాద వితరణ

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** వరంగల్ నగరంలోని భద్రకాళి దేవస్థానం నందు శుక్రవారం రోజున భద్రకాళి ఆవరణలో దేవస్థానం డైరెక్టర్ జారతి వెంకటేశ్వర్లు దంపతులు నేడు దేవస్థానం ప్రసాద వితరణ దాతలుగా వ్యవహరించి దేవస్థానం ఆవరణలో ఉన్నటువంటి భక్తులందరికీ ప్రసాదాలు వితరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భద్రకాళి దేవస్థానం డైరెక్టర్లు ఒరుగంటి పూర్ణచందర్, మోతుకూరి మయూరి రాము తొణుపునూరి వీరన్న పాల్గొన్నారు.



# పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడి పోస్టు మంజూరు చేయాలి



**ప్రజాపక్షం/గజ్వేల్:** ప్రతి ప్రభుత్వ పాఠశాలకు ప్రధానోపాధ్యాయుని పోస్టు మంజూరి చేయాలని పిఆర్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి శశిధర శర్మ పేర్కొన్నారు. శుక్రవారం వర్గల్ మండల శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి నరసింహా రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో పిఆర్టియు సభ్యత్వ నమోదులో జిల్లా ప్రధాన కార్యదర్శి ఆదరాసప పల్లి శశిధర్ శర్మ పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు. విద్యా వ్యవస్థకు పునాదులు ప్రాథమిక పాఠశాలలని, ప్రాథమిక విద్యావ్యవస్థ పటిష్టంగా ఉన్నప్పుడే ఉన్నత విద్యా వ్యవస్థ ఆటంకాలు లేకుండా కొనసాగుతుందని స్పష్టం చేశారు. ఉన్నత పాఠశాలల్లో ఉన్న విధంగా ప్రతి ప్రాథమిక పాఠశాలకు ప్రత్యేకంగా హెచ్‌ఎం పోస్టు మంజూరు చేయాలని, పాఠశాలల్లో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని, ప్రాథమిక పాఠశాలలో తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండే విధంగా చూడాలని, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులను బోధనేతర కార్యక్రమాలకు వినియోగించకుండా చూడాలని అన్నారు. అలాగే త్వరలోనే ఉపాధ్యాయులందరికీ హెల్త్ కార్డులు మంజూరు కాబోతున్నాయని, సిపిఎస్ రద్దు కోసం పిఆర్టియు పోరాడుతుందని, జూలై చివరి వరకు పెండింగ్ బిల్లులు మంజూరు చేయకుంటే పిఆర్టియు ఆధ్వర్యంలో ఉద్యమం చేస్తామని వివరించారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు తోకల చంద్రశేఖర్ రెడ్డి, మండల శాఖ ప్రధాన కార్యదర్శి పొరుపల్లి నర్సింహా రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు వంటేరు నరసింహారెడ్డి, సుభాష్ చంద్ర రెడ్డి, అరవింద, వెంకటేశ్వర్లు, మల్లికార్జున స్వామి, చౌదర్పల్లి ప్రధానోపాధ్యాయులు బుచ్చి రాములు, పిఆర్టియు రాష్ట్ర ఉపాధ్యక్షులు కన్నా రెడ్డి, సంఘ బాధ్యులు వరాల ప్రశాంత్ కుమార్, జయపాల్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, నాగరాజు, శ్రీపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ''నానో'' యూరియా వినియోగంతో రైతులకు అధిక ప్రయోజనం




**ప్రజాపక్షం/గజ్వేల్:** నానో యూరియా వినియోగంతో రైతులకు అధిక ప్రయోజనం ఉంటుందని జిల్లా వ్యవసాయ అధికారి స్వరూప రాణి పేర్కొన్నారు. గజ్వేల్ రైతు వేదికలో శుక్రవారం నానో యూరియా, డిఎపి ఎరువుల వినియోగంపై డీలర్లకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసిన సందర్భంగా ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ అనుబంధ సంస్థ "ఇఫ్కో" కాగా, ఆ సంస్థ ఉత్పత్తి నానో యూరియాతో వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పాదకత మరియు నాణ్యతను మెరుగు పరుస్తుందని స్పష్టం చేశారు. ముఖ్యంగా నేల ఆరోగ్యాన్ని మరింత బలంగా మార్చుతుందని, గాలి మరియు నీటి కాలుష్యాన్ని నివారిస్తుందని తెలిపారు. నానో ఎరువులను బయోస్టిమ్యులెంట్స్, పురుగు మందులు మరియు చాలా వ్యవసాయ రసాయనాలతో కలపవచ్చని చెప్పారు. నానో యూరియా రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గిస్తుందని, తెగులు మరియు వ్యాధి సంభావనీయత నివారిస్తుందని అన్నారు. విష రహితం మరియు పర్యావరణహితం కాగా, నిల్వ చేయడం మరియు రవాణా చేయడం సులభంగా ఉంటుందని స్పష్టం చేశారు. నానో యూరియా వినియోగంతో విత్తనాల అంకురోత్పత్తిని మెరుగు పరుస్తుందని, పంటకు పర్యావరణ ఒత్తిడి, తెగుళ్లు, వ్యాదుల నుండి తట్టుకునే నిరోధక శక్తిని పెంపొందిస్తుందని చెప్పారు. మొక్కల సేంద్రీయ మరియు రసాయన ఎరువుల పోషక వినియోగ సామర్థ్యం, పంట ఉత్పత్తి మరియు నాణ్యత మెరుగుపరచడంతో పాటు రైతుకు ఆర్థిక ప్రయోజనాలు చేకూరుస్తుందని తెలిపారు. నానో యూరియా, డిఎపిని పంటలపై పిచికారీ మాత్రమే చేయాలని, డ్రిపులో, ఇసుకలో కలిపి పంటలకు వేయరాదని అన్నారు. అధిక ఉత్పత్తి, ఆర్థిక ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకొని అన్నదాతలు తమ సలహాలు, సూచనలు పాటించి ప్రయోజనం పొందాలని వివరించారు. ఈ కార్యక్రమంలో గజ్వేల్ ఏడిఏ బాబు నాయక్, ఏవో నాగరాజు, ఇఫ్కో సంస్థ రాష్ట్ర మేనేజర్ కృపాశంకర్, జిల్లా మేనేజర్ చంద్రబాబు నాయుడు, దుకాణాల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ అభివృద్ధిలో సిబ్బంది సహకారం ఎంతో అవసరం



**ప్రజాపక్షం/గజ్వేల్:** ఆలయ అభివృద్ధిలో సిబ్బంది, అర్చకుల పాత్ర క్రియాశీలకమని ఆలయ కమిటీ చైర్మన్ పల్లెర్ల రవీందర్ గుప్త పేర్కొన్నారు. శుక్రవారం ప్రసిద్ధ నాచగిరి శ్రీ లక్ష్మీ నృసింహ క్షేత్ర పాలక మండలి ప్రథమ సమావేశం అధ్యక్షులు రవీందర్ గుప్త ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ట్రస్టు బోర్డు తీసుకున్న నిర్ణయాలను దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ విజయ రామారావు మీడియా సమావేశంలో తెలిపారు. భక్తులు, అర్చక మరియు అర్చకేతర సిబ్బంది సంపూర్ణ సహకారంతో ఆలయానికి పూర్వ వైభవం తెస్తామని స్పష్టం చేశారు. ముఖ్యంగా సిబ్బంది సమయపాలన పాటిస్తూ బయోమెట్రిక్ అటెండెన్స్ వేయాలని నిర్ణయించారు. అలాగే విధులలో నిర్లక్ష్యం పనికిరాదని, అందుకు భిన్నంగా వ్యవహరిస్తే శాఖపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. అలాగే మాస్టర్ ప్లాన్ పునరుద్ధరణ నిమిత్తం ప్రభుత్వానికి తగు నివేదిక పంపించి ఆమోదింప చేయాలని ఆలయ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పనిచేస్తున్న సీసీ కెమెరాలకు అదనంగా అవసరమైన ప్రాంతాల్లో మరికొన్ని సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి నిఘాను మరింత పెంచాలని కోరారు. ఆలయ అభివృద్ధికి సహకరించే దాతలను ప్రోత్సహిస్తూ లక్ష్యసాధనలో కఠినంగా వ్యవహరించాలని ఏకగ్రీవ తీర్మానం చేసినట్లు ఆయన ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ధర్మకర్తలు జగ్గయ్యగారి శేఖర్ గుప్త, దేశపతి ఉషశ్రీ, గాలి కిష్టయ్య, కొత్తపల్లి శ్రీనివాస్, జగ్గన్నగారి సురేందర్ రెడ్డి, తిరుమలరావు, రుద్ర శ్రీహరి, చందా నాగరాజు గుప్త, జగన్నాథచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామ గ్రామాన బిజెపి జండా ఎగరవేస్తాం



**ప్రజాపక్షం/కొల్చారం:** తెలంగాణ రాష్ట్ర బాజపా నూతన అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ జిల్లా పర్యటనలో భాగముగా కొల్చారం మండల కేంద్రంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు (ఘనపూర్) పంతులు హరీష్ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావుకు మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారిపై ఘన స్వాగతం పలికి శాలువాతో సత్కరించి మేమెంటోను అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి పార్టీ మండల అధ్యక్షులు ఘనపూర్ హరీష్ మాట్లాడుతూ రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి సత్తా చాటుతామని నేటి రాష్ట్ర బిజెపి అధ్యక్షులు రామచందర్ రావు మెదక్ జిల్లా బిజెపి కార్యకర్తల సమావేశానికి హాజరు కావడంతో బిజెపి బూత్ అధ్యక్షులు, శక్తి కేంద్రం ఇన్చార్జిలు కార్యకర్తల్లో వారు ఇచ్చే సలహాల సూచనలతో తూచా తప్పకుండా పాటిస్తూ మరింత రెట్టింపు ఉత్సాహంతో గ్రామాలలో గడపగడపకు బిజెపి సంక్షేమ పథకాల గురించి తెలియజేస్తామని మండలంలో బిజెపి పార్టీ బలోపేతంతో పాటు స్థానిక సంస్థలఎన్నికల్లో గ్రామ గ్రామాన బిజెపి పార్టీ జెండా ఎగరవేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ చిన్న మైల్ అంజిరెడ్డి, జిల్లా అధ్యక్షులు వాల్దాస్ మల్లేష్ గౌడ్, మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్ , ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు పాప గారి రమేష్ గౌడ్, నాయకులు, చింతల యాదగిరి, రాజేందర్ గౌడ్, తమ్మలి సంతోష్, అరుణ్ గౌడ్, తిమ్మనగారి అనిల్, రవికాంత్, రవీందర్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## ఏడుపాయల దుర్గమ్మను దర్శించుకున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు

**ప్రజాపక్షం/పాపన్నపేట:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన ఏడుపాయల వనదుర్గా మాతను భారతీయ జనతా పార్టీ నూతన రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రారావు, మెదక్ ఎంపీ రఘునందనరావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి శుక్రవారం దర్శించుకున్నారు. వారు అమ్మవారి క్షేత్రానికి చేరుకోగానే రాజగోపురం నుండి ఆలయ అధికారులు, పూజారులు. పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. వనదుర్గామాతకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం ఆలయ ఈవో చంద్రశేఖర్ వారిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరించి మెమొంటో తో పాటు ప్రసాదం అందజేశారు. భారీ కాన్వాయ్ తో వారు ఏడుపాయలకు చేరుకోవడంతో ఆలయ ప్రాంగణమంతా కార్యకర్తలతో కిక్కిరిసింది. వారి వెంట రాష్ట్ర, జిల్లా, నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## శాఖారంలో ఈత మొక్కల పెంపకం

**ప్రజాపక్షం/గజ్వేల్:** వనమహోత్సవంలో భాగంగా శుక్రవారం వర్గల్ మండలం శాకారం పంచాయతీ పరిధిలోని ఎల్లమ్మ గుడి వద్ద ఎక్సైజ్ ఎస్సై సాయి కృష్ణ, గౌడ సంఘ బాధ్యులు భాస్కర్ గౌడ్ ఆధ్వర్యంలో ఈత మొక్కలు నాటారు. ప్రభుత్వం చేపట్టిన వనమహోత్సవంలో భాగంగా కమ్యూనిటీ ప్లాంటేషన్ కింద ఈ కార్యక్రమం చేపట్టినట్లు ఎక్సైజ్ ఎస్సై సాయి కృష్ణ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ తాజా మాజీ ఉప సర్పంచ్ భాస్కర్ గౌడ్, ఎక్సైజ్ సిబ్బంది సోమయ్య, పవన్ రెడ్డి, రేణుక, పంచాయతీ కార్యదర్శి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్యం రోడ్డు భద్రత డ్రగ్స్‌పై కళాజాత అవగాహన కార్యక్రమం

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల పరిధిలోని నస్కల్ గ్రామంలో శుక్రవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులచే రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ వాహనాలు నడపాలని గ్రామస్తులకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను పాటించాలన్నారు. అలాగే యువత గంజాయి డ్రగ్స్ కు బానిస కావద్దన్నారు. గ్రామంలో గ్రామస్తులందరూ పరిసరాల పరిశుభ్రత, పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలోకళాకారులుటీమ్ కోఆర్డినేటర్ శివొల్ల కృష్ణ, ఆస రామారావు, బిట్ల ఎల్లయ్య, కమ్మరి నర్సింలు, సిద్ధులు, తుమ్మల, ఎల్లయ్య, సందుర్లశేఖర్, టెక్మాల్ విజయలక్ష్మి, మాధవి, బండారు నర్సయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో బోనాల పండుగ సంబరాలు

**ప్రజాపక్షం/నిజాంపేట్:** నిజాంపేట మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలంగాణ బోనాల పండుగ సంబరాలు నిర్వహించామని ఇన్చార్జి ప్రధాన ఉపాధ్యాయులు మహేందర్ అన్నారు. ఈ సంబరాలలో విద్యార్థులు పోతరాజుల వేషధారణ విన్యాసాలు నృత్య ప్రదర్శనలు పలువురుని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆషాడ మాసంలో తెలంగాణ ప్రజలు గ్రామ దేవతలకు బోనాలను సమర్పించడం ఆనవాయితీగా వస్తుందన్నారు. ఈ బోనాల పండుగ పాముఖ్యతను కనులకు కనిపించేటట్టుగా విద్యార్థినీ విద్యార్థులు వారి ప్రతిభను కనబరిచారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రమేష్, దేవయ్య, వెంకటస్వామి, రోజా, శిరీష, శ్రీనివాస్ చారి తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తప్పవు..

**ప్రజాపక్షం/బెజ్జంకి:** అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని స్థానిక ఎస్ఐ బి.సౌజన్య అన్నారు.శుక్రవారం మండల పరిధిలోని గుగ్గిళ్ళ క్రాస్ రోడ్డు వద్ద అక్రమంగా ఇసుకను రవాణా చేస్తున్న ఆశోక్ లేలాండ్ ట్రాలీ నెం. TS23T8651ను,తోటపల్లి గ్రామంలోని ఇంటి పరిసర ప్రాంతాల్లో 3 ట్రిప్పుల ఇసుక డంపును సీజ్ చేసి ట్రాలీ,ఇసుక డంపుపై కేసు నమోదు చేశారు.ఈ సంధర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వరైనా అక్రమంగా ఆసుకను తరలిస్తే వారిపై చట్టపరమైనా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

## మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో ఐదు సంవత్సరాల శిక్ష

**ప్రజాపక్షం/ సంగారెడ్డి :** మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో నిందితునికి 5 సంవత్సరాల కఠినకారాగార శిక్ష రూ 5వేలు జరిమానా స్పెషల్ ఫోక్సో జడ్జి జయంతి శిక్షను విధించారు. నిందితునికి శిక్ష పడేలా కృషిచేసిన అదికారులను జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ అభినందించారు. నేరం సంఖ్య 135/2018 సెక్షన్ 376 ,511 ఐపిసి సెక్షన్ 12, పోక్సో యాక్ట్ గుమ్మడిదల పోలీసు స్టేషన్‌లో చోటు చేసుకుంది. మైనర్ బాలికపై అత్యాచార యత్నం కేసులో పిర్యాది కూతురు వయస్సు 7 సంవత్సరాలు 2 వ తరగతి చదువుతూ రోజు సాయంత్రం ట్యూషన్ కి వేళ్లేది. రోజు మాదిరి గానే తేది 12–11–2018 నాడు సాయంత్రం ట్యూషన్ కి వెళ్లగా అక్కడ గ్రౌండ్ ఫ్లోర్‌లో నివాసం ఉంటున్న నిందితుడు ఆకుల వీరేశం సమయం సుమారు రాత్రి 7.30 గంటల సమయంలో పిర్యాది కూతురు తన రూంలోకి తీసుకుని వెళ్లి అత్యాచారం చేయబోయాడని అట్టి వ్యక్తి పై చట్టరీత్య కఠిన చర్యలు తీసుకోవాలని గమ్మడిదల పోలీసు స్టేషన్ లో దరఖాస్తు చేయగా అప్పటి ఎస్‌హెచ్ఓ రాజేష్ నాయక్ ఎస్ఐ కేసు నమోదు చేసి ఇన్వెస్టేగేషన్ అనంతరం న్యాయస్థానంలో చార్జీషీట్ చేయగా కేసు పూర్వపరాలను విన్న స్పెషల్ పోక్సో కోర్టు జడ్జి జయంతి ఇట్టి తీర్పును వెల్లడించారు.

## విద్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలి

**ప్రజాపక్షం/శివ్వంపేట :** విధ్యార్థులకు నాణ్యమైన బోధన చేయాలని ఉపాధ్యాయులకు డీఈఓ రాధాకిషన్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రమైన శివ్వంపేటలోని ప్రాథమిక పాఠశాలను డీఈఓ రాధాకిషన్ సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని రికార్డులను పరిశీలించి విధ్యార్థుల నుంచి పలు ప్రశ్నలకు సమాధానాలు రాబట్టారు. అనంతరం ఉపాధ్యాయులకు పలు సూచనలు చేసి పాఠశాల పరిశుభ్రతపై అభినందించారు. శారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ బుచ్యానాయక్, కాంప్లెక్స్ హెచ్ఎం బాలచంద్రం, సీఆర్‌పీ రవీందర్ తదితరులు ఉన్నారు.

## గొల్లపల్లి అంగన్వాడీలో బోనాల ఉత్సవాలు

**ప్రజాపక్షం/కొండాపూర్ :** ఆషాడమాస బోనాల ఉత్సవాలను శుక్రవారం మండల పరిదిలోని గొల్లపల్లి అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులతో కలిసి అంగన్వాడీ టీచర్ అరుణ ఆయా అనిత బోనాల ఉత్సవాలను కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బోనాలను తయారుచేసి పూజించారు. చిన్నారులను శివసత్తులు ,పోతురాజుల వేషధారణతో విన్యాసాలు చేసి అలరించారు . ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ అరుణ ఆయా అనితా చిన్నారులు ,చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## కామధేను పౌండేషన్ తరపున నిమ్స్ హస్పిటల్‌కు సర్టిపికల్ ఐటమ్స్ డోనేట్

**ప్రజాపక్షం/పటాన్‌చెరు:**సంగారెడ్డి జిల్లా పటాన్చెరు నియోజకవర్గం కామదేను పౌండేషన్ ద్వారా నిమ్స్ హస్పిటల్ పిల్లల నరాల వ్యాది ( నీవురాజికల్ డిపార్మెట్స్) వార్డుకు కామదేను పౌండేషన్ తరపున సరిజికల్ ఐటీమ్, గైజర్ కలర్ ప్రింటర్ ను డోనేట చేసినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సూర్యప్రభ న్యూరోలాజికల్ (ఇంచార్జీ) హెచ్‌ఓడి డాక్టర్ చరిష్మా డాక్టర్ ప్రకృతిక కామదేను పౌండేషన్ చైర్మేన్ పి.వెంకటేష్, ఎస్ ఉమేష్, ఆరవిండ్ జనరల్ సెక్రటరీ జైన్ సెక్రటరీ ,హస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర అధ్యక్షుడికి స్వాగతం పలికిన గుమ్మడిదల శాఖ

**ప్రజాపక్షం/గుమ్మడిదల:** రాష్ట్ర నూతన అధ్యక్షుడు రామచంద్రా రావు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికారు. గుమ్మడిదల మండల కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో గల టోల్ ప్లాజా వద్ద మెదక్ జిల్లా పర్యటనలోభాగంగా తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధ్యక్షునికి స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి తో పాటు గుమ్మడిదల శాఖ కార్యకర్తలు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు తల్లిదండ్రులదే బాధ్యత

**ప్రజాపక్షం/మెదక్:** పాఠశాలలకు కళాశాలలకు విద్యార్థినీ, విద్యార్థులను పంపించి హాజరు శాతం పెంచి విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు పునాదులు వేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం నార్సింగి మండల కేంద్రంలో కలెక్టర్ విస్తృతంగా పర్యటించి జడ్పీహెచ్ఎస్ స్కూల్ ,ప్రభుత్వ జూనియర్ కళాశాలను, వల్లూరు గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను, ఫ్రైడే డ్రై డే కార్యక్రమ నిర్వహణ క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు పోతుందని, ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుకునే విద్యార్థిని,విద్యార్థులను తప్పనిసరిగా బడికి పంపించి నూరు శాతం హాజరు శాతమే లక్ష్యంగా పిల్లల తల్లిదండ్రులు ఉపాధ్యాయులకు బాసటగా నిలవాలన్నారు.

తల్లిదండ్రులు పండుగలని వ్యవసాయ పనులని పిల్లలను బడికి వెళ్లకుండా మాన్పించడం వల్ల హాజరు కోల్పోవడంతో పాటు పాఠాలలో వెనుకబడి విద్యలో వెనుకబాటు తనం కనపడుతుందన్నారు.ప్రభుత్వ పాఠశాలలు కళాశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు ఉత్తమ మార్కులే లక్ష్యంగా జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలన్నారు. మెరుగైన వసతులు, నాణ్యమైన గుణాత్మక విద్య అందిస్తున్నామన్నారు. 10వ తరగతి ఫలితాల్లో మంచి పర్సంటేజీ తీసుకురావడం జరిగిందని, ఇంటర్లో డ్రాప్ అవుట్లు కారణంగా పర్సంటేజీలో వెనుకబడి ఉన్నామన్నారు. రానున్న రోజుల్లో ఉత్తమ పర్సంటేజ్ లక్ష్యంగా ముందుకుపోతున్నామన్నారు.

స్థానికంగా జ్వరాలు, ఇతర అనారోగ్య సమస్యలు ఉన్న వారిని గుర్తించి వారికి పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిసి రిజర్వేషన్ల బాధ్యత రేవంత్ సర్కారుదే

**ప్రజాపక్షం/మెదక్ :** బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేసే బాధ్యత రేవంత్ రెడ్డి సర్కారుమీదే ఉందని,కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల బిల్లు కోసం బీజేపీ ప్రభుత్వంపై తప్పుడు ప్రచారం చేస్తుందని, మత పరమైన రిజర్వేషన్లను తెచ్చి కాంగ్రెస్ నాయకులు ప్రజలను మోసం చేస్తున్నారని రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు రామచంద్రరావు మండిపడ్డారు. మెదక్ జిల్లా కేంద్రంలో శుక్రవారం స్థానిక సాయి బాలాజీ డార్డెన్స్ లో బీజేపీ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షుడు వాల్దస్ మల్లేష్ గౌడ్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజి రెడ్డిలతో కలిసి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీసీల 42 శాతం రిజర్వేషన్లపై బీజేపీ అడ్డుకుంటుందని కాంగ్రెస్ అబండాలు వేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. 42 శాతం రిజర్వేషన్లకు బీజేపీ ఎప్పుడో ఆమోదం తెలిపిందని, కానీ మత పరమైన రిజర్వేషన్లను మాత్రం అంగీకరించమన్నారు. మత మతపరమైన రిజర్వేషన్లు ఇస్తే ముస్లింలకు మేలు జరుగుతుందని, బీసీలకు తీవ్ర అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. బీసీలపై కాంగ్రెస్ కపట ప్రేమ చూపిస్తుందని,



బీసీలు అంటూ గొప్పగా ప్రచారం చేసుకుంటున్న ఆ పార్టీ అధికారంలో ఉన్న కాంగ్రెస్ లో ముగ్గురికి మత్రమే కేబినెట్ లో చోటు దక్కిందన్నారు. ఇంత చెప్పే రేవంత్ రెడ్డి సీఎం పదవీ రాజీనామా చేసి బీసీలకు సీఎం పదవి అప్పగించాలని సూచించారు. స్థానిక సంస్థల్లో ముస్లిం లకు 10 శాతం రిజర్వేషన్ ఇవ్వాలన్న ఉద్దేశ్యంతో బీసీ లకు 42 శాతం రిజర్వేషన్ల పేరిట మత పరమైన రిజర్వేషన్లు కల్పించాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని ఆరోపించారు. ఎన్నికల్లో గెలుస్తామని చెప్పాలి గాని భయపడవద్దన్నారు. ఈ సమావేశంలో సంగారెడ్డి,సిద్దిపేట జిల్లా అధ్యక్షులు గోదావరి, శంకర్,మాజీ అధ్యక్షుడు గడ్డం శ్రీనివాస్, సంగప్ప,పరిణిత, నందా రెడ్డి, ఎం ఎల్ ఎన్ రెడ్డి, సుభాష్ చంద్ర బోస్, బీజేపీ నాయిని ప్రసాద్, సతీష్, మహేందర్,గడ్డం కాశినాథ్, శివ తదితరులు పాల్గొన్నారు.

## జిటల్ రీసర్వే నిర్వహణ వేగంగా పూర్తి చేయాలి

**ప్రజాపక్షం/సంగారెడ్డి:** వట్టిపల్లి మండలం సాహిద్ సగర్ గ్రామంలో డిజిటల్ రీసర్వే కార్యక్రమాన్ని వేగంగా చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. వట్టిపల్లి మండలం సాహిద్ నగర్ గ్రామంలో జరుగుతున్న డిజిటల్ సర్వే కార్యక్రమాన్ని శుక్రవారం జిల్లా కలెక్టర్ ప్రావీణ్య పరిశీలించారు. రైతుల సర్వే నెంబర్ల సమస్యలు పరిష్కరించడానికి డిజిటల్ రిసర్వే నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ డిజిటల్ రీసర్వే పైలట్ ప్రాజెక్టుగా రాష్ట్రంలో ములుగు, ఖమ్మం, జగిత్యాల ,మహబూబ్ నగర్, సంగారెడ్డి, జిల్లాలను ఎంపిక చేయడం జరిగిందన్నారు. వాటిలో సంగారెడ్డి జిల్లా వట్టిపల్లి మండలం సాహేద్ నగర్ గ్రామాన్ని ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. గ్రామంలోని రైతులతో మాట్లాడారు. భూ సమస్య ఉంటే డిజిటల్ సర్వేలో పరిష్కరించుకోవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వే ల్యాండ్ రికార్డు సహాయ సంచాలకులు ఐనేప్ ఆర్‌డిఓ పాండు రెవన్యూ అధికారులు మండల పరిషత్ అధికారులు సంబందిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అబద్ధాలు చెప్పడాన్నే పనిగా పెట్టుకున్న టిపిసిసి చీఫ్

**ప్రజాపక్షం/మెదక్:** టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ మతి భ్రమించి మాట్లాడుతున్నాడని, అబద్దాలు చెప్పడాన్నే ఆయన పనిగా పెట్టుకున్నారని మెదక్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షురాలు, మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో ఆగ్రహం వ్యక్తం చేశారు.మాజీ సీఎం కేసీఆర్ ,మాజీ మంత్రి హరీష్ రావు లపై టిపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ చేసిన వ్యాఖ్యల్లో అవగింజతైనా నిజాలు లేవన్నారు. కేసీఆర్ తెలంగాణ తేకపోతే నీకు పీసీసీ అధ్యక్షుడి పదవి ఎక్కడిదని ప్రశ్నిచారు. ఉమ్మడి రాష్ట్రం ఉంటె మీరు జన్మలో పీసీసీ అధ్యక్షుడువి అయ్యేవాడివా అన్నారు.రేవంత్ మెప్పు కోసం నీ స్థాయిని దిగజార్చుకుని బజారు భాష మాట్లాడుతున్నారని అన్నారు. ప్రత్యక్ష ఎన్నికల్లో ఎన్నడూ గెలవని మీరు ప్రజలకు సంబంధం లేని విషయాలు మాట్లాడుతున్నారని విస్మయం వ్యక్తం చేశారు. కేసీఆర్ హరీష్ రావులను తిట్టడం లో ఉన్న శ్రద్ధ, రైతులకు యూరియా అందించడం లో చూపించండన్నారు సింగూర్ నుండి సాగు నీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని, కేసీఆర్



,హరీష్ రావుల రాజకీయ అనుభవం ముందు మీరు ఎంత అన్నారు. కేసీఆర్ అప్పు తెచ్చి అభివృద్ధి ,సంక్షేమాల్లో తెలంగాణ ను దేశంలో అగ్రగామి రాష్ట్రంగా మార్చారని పేర్కొన్నారు. తెలంగాణ లో అనేక శాశ్వత ఆస్తులు సృష్టించిన ఘనత కేసీఆర్ దని తెలిపారు.స్థానిక ఎన్నికల్లో మీరు ఎన్ని ప్రలోభాలు పెట్టినా హస్తం గుర్తుకు ఓటేసేందుకు ప్రజలు సిద్ధంగా లేరని దుయ్యబట్టారు. అభివృద్ధి గురించి మాట్లాడే నైతిక హక్కు కాంగ్రెస్ నేతలకు లేదని, బనక చర్ల పై తప్పు చేసి ఇంకా బొంకితే నమ్మడానికి తెలంగాణ ప్రజలు సిద్ధంగా లేరని మండిపడ్డారు. ఆరవై వేల ఉద్యోగాలు ఇచ్చామని కాంగ్రెస్ నేతలు చెబుతున్నారని,వాటిలో 50 వేలు కేసీఆర్ హయం లో ఇచ్చిన నోటిఫికెషన్లే,అసెంబ్లీ ని ప్రభుత్వం లో ఉన్న వాళ్లు పెడతారని, ప్రతిపక్షం కాదు అనే సోయి కూడా లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీ పెట్టండి చర్చకు సిద్ధం అని హరీష్ రావు రోజూ చెబుతున్నారు. అసెంబ్లీ గురించి ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే సింగూర్ నుండి సాగునీటిని విడుదల చేసి రైతులను ఆదుకోవాలని పద్మా దేవేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

## సొంతింటి కల నెరవేర్చిన కాంగ్రెస్ ప్రభుత్వం

**ప్రజాపక్షం/కొండాపూర్:** ఇల్లు లేని నిరుపేదల సొంతింటి కలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చిందని ఆత్మ కమిటీ చైర్మన్ వై ప్రభు అన్నారు. మండల పరిధిలోని గంగారంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులకు శుక్రవారం మంజూరు పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటటీ చైర్మన్ వై. ప్రభు, ఎంపీడీఓ సత్తయ్య, మాజీ ఎంపిటీసీ నరసింహరెడ్డి పంచాయతీ కార్యదర్శి మంజుల కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు గోపాల్ ఇందిరమ్మ కమిటీ గ్రామ సభ్యులు గ్రామస్తులు నరసింహరెడ్డి, నర్సింలు, హనుమంత్‌రెడ్డి ఇందిరమ్మ, లబ్దిదారులు పాల్గొన్నారు.

## పాశమైలారం కుంటల ఆక్రమణలపై హైడ్రా కమిషనర్‌కు విన్నపం

**ప్రజాపక్షం/పటాన్‌చెరు :** పాశమైలారం కుంట అక్రమణలపై హైడ్రా కమీషనర్ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులకు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి విన్నవించారు. ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని పాశమైలారం గ్రామ పరిధిలో గల ఆరు కుంటలు ఆక్రమణకు గురి కావడంతో వీటిపై ఆధారపడిన మత్స్యకారుల కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వెంటనే ఆక్రమణలు తొలగించి చేపల పెంపకానికి అనువుగా ఏర్పాటు చేయాలని హైడ్రా కమీషనర్ రంగనాథ్ తోపాటు నీటిపారుదల శాఖ ఇంజనీర్ ఇన్ చీప్ ఆహ్మద్ హుస్సేన్ ను పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కోరారు. కుంటలు ఆక్రమణలకు గురి కావడం మూలంగా వీటిపై ఆదారపడి జీవిస్తున్న మత్స్యకార కుటుంబాలు స్థానిక పరిశ్రమలలో కూలీలుగా పనిచేస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని ఆవేధన వ్యక్తం చేశారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన అధికారులు వెంటనే చర్యలు చేపడతామని హామిచ్చారు.

## రావూస్ పాఠశాలపై దాడి చేసిన వారిపై కేసు నమోదు

**ప్రజాపక్షం/కొండాపూర్:** శుక్రవారం మల్కాపూర్‌లోని రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్లో కేఏబివీపీ కార్యకర్తలమని చెప్పి అక్రమంగా స్కూల్ లోకి ప్రవేశించి కంప్యూటర్లు, కుర్చీలు బస్సు అద్దాలను ధ్వంసం చేసి పూల తొట్టితో వైస్ ప్రిన్సిపల్‌ని గాయపరిచి పిల్లలను స్కూల్ సిబ్బందిని భయభ్రాంతులకు గురి చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని రావూస్ ఇంటర్నేషనల్ స్కూల్ డైరెక్టర్ రమ్మనేని విశ్వాసరావు ఇచ్చిన పిర్యాదు మేరకు 14 మందిపై కేసు నమోదు చేశామని కొండాపూర్ ఎస్సై సోమశ్వరి తెలిపారు.

## నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నా

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం రేవంత్ ఇంటి ముందు ధర్నాచేస్తానని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శుక్రవారం రైతులకు కాలువల ద్వారా చెరువులు, చెక్ డ్యామ్‌లు నింపాలని రైతుల పక్షాన భారీ ఎత్తున రైతులు, బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి దేవరుప్పుల మండలంలోని మాదాపురం కెనాల్ నుండి శాతాపురం కెనాల్ వరకు మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాదయాత్ర చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారం రోజులలో దేవాదుల కాలువలో నీళ్లు వదలకుంటే సీఎం ఇంటి ముందు ధర్నా చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జీసీసీ చైర్మన్ ధరావత్ గాంధీ నాయక్, జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి, బబ్బూరు శ్రీకాంత్ గౌడ్, దేవరుప్పుల, పాలకుర్తి మండలాల పార్టీ అధ్యక్షులు దయాకర్‌గౌడ్, నవీన్, మాజీ మండల అధ్యక్షుడు మల్లేష్, నాయకులు సోమయ్య, విజయ్‌కమార్, రాంసింగ్ నాయక్, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధుడు అదృశ్యం.. పోలీస్టేషన్‌లో ఫిర్యాదు



**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** బ,ధువుల ఇంటికి పోతానని చెప్పి ఇంట్లో నుండి వెల్లిన ఓ వృద్ధుడు ఆదృశ్యమైన సంఘటన జగదేవ్‌పూర్ మండలంలోని దౌలాపూర్‌లో వెలుగులోకి వచ్చింది. ఈ సంఘటనకు సంబంధించి ఎస్‌ఐ జె.కృష్ణారెడ్డి తెలిపిన వివరాల ప్రకారం దౌలాపూర్ గ్రామానికి చెందిన ఇరమైన వెంకటయ్య(70)ఈ నేల12 న సమీప బంధువులైన రాజాపేట మండలం బసంతపూర్ గ్రామానికి వెల్లి వస్తానని తన భార్యతో చెప్పి వెల్లినట్లు తెలిపారు. అక్కడికి వెల్లిన అనంతరం మల్లి దౌలాపూర్ వెల్తున్ననని చెప్పి బంధువుల ఇంటి నుండి తిరిగి బయలు దేరినప్పటీకి స్వగ్రామానికి రాలేదు. ఈ క్రమంలో వెంకటయ్య కుటుంబ సభ్యులు తెలిసిన బంధువులందరికి అతని ఆచూకి కోసం ఆరా తీసినప్పటీకి ఎక్కడ ఆయన ఆచూకి తెలియకపోవడంతో శుక్రవారం కుమారుడు మైసయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు మిస్సింగు కేసుగా నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్‌ఐ తెలిపారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం

**ప్రజాపక్షం/దేవరుప్పుల:** ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశలవారీ పోరాటం నిర్వహించడం జరుగుతుందని యూటీఎఫ్ డబ్ల్యూఫ్ స్టేట్ బోర్డ్ ఆఫ్ డైరక్టర్ ఆకుల శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం రాష్ట్రంలో ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలపై దశల వారీ పోరాటం నిర్వహించాలని సభ్యత్వ నమోదు క్యాంపెయిన్‌లో భాగంగా మండలంలోని వివిధ పాఠశాలలను సందర్శించారు. అనంతరం వారు మాట్లాడుతూ మొదటి దశలో మండల తహశిల్దార్లకు ఈనెల 23, 24వ తేదీలలో వినతిపత్రాలు, జిల్లాస్థాయిలో ఆగష్టు 1వ తేదీన జిల్లా కేంద్రంలో ధర్నా, అప్పటికీ ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్ర స్థాయిలో ఆగష్టు 23వ తేదీన మహాధర్నా నిర్వహించబోతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జి గోవర్ధన్ రెడ్డి, టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు శ్రీనివాస్, జి కృష్ణ, మండల బాధ్యులు సురేష్‌బాబు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భజలాల సంరక్షణ అనేది సామాజిక బాధ్యత



**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** భూ గర్భజలాల సంరక్షణ అనేది ఒక సామాజిక బాధ్యత అని జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రఘునాథపల్లి పోలీసుల ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో మన జిల్లా, మన నీరు అనే కార్యక్రమం చేపట్టగా ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్, వెస్ట్ జోన్ డీసీపీ రాజమహేంద్ర నాయక్ ముఖ్య అతిథులుగా పాల్గొని పోలీస్ స్టేషన్ ఆవరణలో నిర్మించిన ఇంకుడు గుంతను ప్రారంభించడం జరిగంది. అనంతరం వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పోలీస్ స్టేషన్ ఆవరణలో కలెక్టర్, డీసీపీతో కలిసి మొక్కను నాటారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి ద్వారా మనకు ప్రసాదించిన వర్షపు నీటిని ఒడిసి పట్టుకునేందుకు ప్రతి ఒక్కరు తన సామాజిక బాధ్యతగా ఇంకుడు గుంతల నిర్మాణం చేపట్టి భవిష్యత్ తరాలకు నీటి కొరత రాకుండా చూసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. భూగర్భ జలమట్టం ప్రమాద స్థాయికి చేరకముందే అందరు మేల్కొని భూగర్భజలమట్టాన్ని పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. మన జిల్లా మన నీరు అనే కార్యక్రమాన్ని జిల్లా,మండల స్థాయిలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలతోపాటు ఆసుపత్రులు, పాఠశాలల్లో ఇంకుడు గుంతలను ఏర్పాటుచేయబోతున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ కొండల్ రెడ్డి, జనగామ రూరల్ సీఐ ఎడవెల్లి శ్రీనివాస్ రెడ్డి, ఎస్ఐ దూదిమెట్ల నరేష్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, శోభారాణి,రమేష్ నాయక్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులు పరిశీలించిన అడిషనల్ కలెక్టర్



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** మద్దూరు మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇండ్ల ప్రగతిని క్షేత్రస్థాయిలో స్థానిక అధికారులతో కలసి సిద్దిపేట జిల్లా అడిషనల్ కలెక్టర్ గరిమ అగ్రవాల్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల పనులను వేగవంతం చేయాలని, అలాగే ఇందిరమ్మ లబ్ధిదారులతో మాట్లాడుతూ పలు సూచనలు చేయడం జరిగింది. అనంతరం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రంను సందర్శించి వైద్యసేవలపై డాక్టర్లను అడిగి తెలుకున్నారు. అలాగే ఆరోగ్యకేంద్రంలో చేపట్టిన రిపేర్ పనులను త్వరగాపూర్తి చేయాలని పిఆర్ఏను అడిషనల్ కలెక్టర్ గరిమ ఆదేశించారు. కాలం చేల్లిన మందులను వాడకూడదని ప్రజల ఆరోగ్య విషయంలో, విధుల పట్ల అలస్వం వహిస్తే కఠినంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మద్దూరు మండల ప్రత్యేక అధికారి టి.రాధిక, ఎంపిడివో ఎస్.రామ్మోహన్, తహాశీల్ధార్ రహీం, ఎంపిఓ వెంకటేశ్వర్లు, పిఆర్ ఏఈ గౌస్ ఖాద్రి, హౌసింగ్ ఏఈ చిన్ను సహని పాల్గొన్నారు.

## సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో రాహుకాల పూజ



**ప్రజాపక్షం/కొండపాక:** కొండపాక మండలం మర్పడగ గ్రామంలోని శ్రీ విజయాదుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రంలో శుక్రవారం నాడు రాహు కాల పూజ క్షేత్ర నిర్వాహుకులు డాక్టర్ చెప్పెల హరినాథ శర్మ ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం 6.30 గంటలకు గణపతి పూజతో కార్యక్రమం ప్రారంభం కాగా విజయదుర్గా మాతకు విశేష పంచామృత ఫలరస అభిషేకం నిర్వహించి, పట్టువస్త్రాలతో అలంకరించారు.అనంతరం సంతాన మల్లికార్జున స్వామి వారి అభిషేకం నిర్వహించారు.ఉదయం పది గంటల నుండి ఒంటి గంట వరకు రాహుకాల పూజ శాస్త్రోక్తంగా జరిగింది.రాహుకేతు దోషనివారణ కోసం అష్ట నాగపూజ నిర్వహించి కుజదోష నివారణకు సుబ్రహ్మణ్య స్వామి వారి అభిషేకం నిర్వహించారు.భక్తుల జయధ్వానాల మధ్య పల్లకి సేవ నయనానందకరంగా సాగింది.అనంతరం భక్తులకు అన్న ప్రసాద వితరణ జరిగింది.ఈ కార్యక్రమంలో క్షేత్ర నిర్వహణా కమిటీ సభ్యులు నర్సింహారెడ్డి, చీకోటి రాజేంద్రప్రసాద్, సిల్వేరు శ్రీనివాస్, లగిశెట్టి రాజు, మర్యాల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా గ్రంథాలయ చైర్మెన్‌గా కోట రాజబాబు



**ప్రజాపక్షం/మహాదేవపూర్:** జయశంకర్ జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌గా మహాదేపూర్ మండల కేంద్రానికి చేందిన కోట రాజబాబు నియమితులయ్యారు. మేరకు సోమవారం ప్రభుత్వ కార్యదర్శి యోగితా రాణా ఉత్తర్వులు జారీ చేసారు.కోట రాజబాబు దశాబ్దాల కాలంగా కాంగ్రేస్ పార్టీకి సేవలందిస్తూ వివిధ హోదాల్లో పని చేసారు.మహాదేవపూర్ సర్పంచ్‌గా,కాళేశ్వరం దేవస్థాన చైర్మెన్‌గా,సమితీ చైర్మెన్‌గా కాంగ్రేస్ పార్టీకి సేవలందించారు ప్రస్తుతం బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షునిగా ఉన్నారు.జిల్లా గ్రంధాలయ చైర్మెన్‌గా పదవి పొందడం పట్ల కోట రాజబాబుకు గ్రామస్థులు, ప్రముఖులు హర్షం వ్యక్తం చేసారు.ఈ సందర్భంగా కోట రాజబాబు మాట్లాడుతూ గ్రంధాలయ అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు.తన నియామకానికి సహాకరించిన రాష్ట్ర ఐటి,పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

## రావూస్ స్కూల్‌పై ఎబివిపి విద్యార్థి సంఘం నాయకులు దాడి

**ప్రజాపక్షం/కొండాపూర్:** మండల పరిధిలోని మల్కాపూర్ శివారులోని రావూస్ ఇంటర్నేషనల్ పాఠశాలపై ఆఖిల భారత విద్యార్థి పరిషత్తు (ఏ.బి.వి.పి) విద్యార్థి సంఘాల నాయకులు దాడికి పాల్పడ్డారు. విద్యార్థులకు సభ్యత్వం ఇవ్వలేదనే నేపంతో రావూస్ ఇంటర్నేషనల్ పాఠశాలపై ఏబీవిపి విద్యార్థి సంఘాల నాయకులు దాడిచేశారని పాఠశాల ప్రిన్సిపల్ నిఖిల్ రంగరాజు తెలిపారు. ప్రిన్సిపల్ తెలిపిన వివరాల ప్రకారం ఏబీవీపి విద్యార్థి సంఘాల నాయకులు పాఠశాలకు వచ్చి విద్యార్థులకు సభ్యత్వం కావాలని కోరారు. ఆ సమయంలో రంగరాజ్ మేనేజ్మెంట్ మీటింగ్‌లో ఉన్నారని పీఈటీ విజయ్ వారికి బదులు ఇవ్వడంతో విజయ్ పై విద్యార్థి సంఘాల నాయకులు చేయి చేసుకున్నారని తెలిపారు. మరల శుక్రవారం రోజు వేణు రాజ్ ఆకాష్ మహేష్ మరో 20 మందితో పాఠశాలకు వచ్చి విద్యార్థులకు సంఘం సభ్యత్వాన్ని ఇవ్వాలని కోరగ యాజమాన్యం బయట జరుగుతున్న ఆఘాయిత్యాలకు దృష్టిలో ఉంచుకొని మైనర్ విద్యార్థులకు సభ్యత్వం ఇవ్వడం కుదరదని చెప్పడంతోఎన్ని విధాలుగా వారికి నచ్చ చెప్పినా వారు మాత్రం వినిపించుకోకుండా పాఠశాలపై దౌర్జన్యానికి పాల్పడి వైస్ ప్రిన్సిపల్ శ్వేతను గాయపరిచారని తెలిపారు. భయాందోళనకు గురైన పాఠశాల యజమాన్యం పోలీసు వారికి సమాచారం ఇవ్వగా డిఎస్పీ ,సిఐ ఎస్సై, సంఘటనా స్థలానికి పరిస్థితిని ఆదుపులోకి తీసుకొచ్చారని తెలిపారు.

## విద్యార్థులకు క్రమ శిక్షణ అవసరం

**ప్రజాపక్షం/ గుమ్మడిదల :** విద్యార్థులకు క్రమశిక్షణ చాలా అవసరమని గుమ్మడిదల మున్సిపాలిటీ బొంతపల్లి ప్రాథమిక పాఠశాల ప్రదానోపాద్యాయులు నాగటి అంజయ్య అన్నారు. ఈయన విద్యార్థులకు తన సొంత డబ్బులతో టై బెల్టులు ప్రదానం చేసిన సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుండే క్రమశిక్షణగా ఉంటే జీవితంలో ఎలా ఉండాలి అనేది తెలుస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాదాయులు ఉపాద్యాయులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## గాయపడిన గీత కార్మికుని కుటుంబానికి చేయూత

**ప్రజాపక్షం/పాలకుర్తి:** మండలంలోని విస్నూరు గ్రామానికి చెందిన బాలగాని కుమార్ కుల వృత్తిలో భాగంగా తాటి కల్లు గీస్తూ ప్రమాద వశాత్తు తాటిచెట్టుపై నుండి పడగా కుమార్ కుటుంబ పోషణకై కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ఆధ్వర్యంలో ఆ కుటుంబానికి చేయూత అందించారు. బాధిత కుటుంబానికి రూ.20వేల విలువ గల కుట్టు మిషన్‌ను అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ ఎంపీటీసీ యాకయ్య, యాకయ్య, రాజు, వెంకటేశ్వర్లు, వెంకట మల్లయ్య, గణేష్, రామచంద్రుడు, పాల్గొన్నారు.

## సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ముందుండాలి

**ప్రజాపక్షం/పాలకుర్తి:** సమాజ సేవలో లయన్స్‌క్లబ్‌లు ముందుండాలని లయన్స్‌క్లబ్ జిల్లా మాజీ గవర్నర్ వెంకటేశ్వర రావు అన్నారు. మండల కేంద్రంలోని శ్రీ సోమేశ్వర ఫంక్షన్‌హాల్‌లో జరిగిన లయన్స్ క్లబ్ ఆఫ్ పాలకుర్తి నూతన అధ్యక్షునిగా చారగొండ్ల ప్రసాద్, ప్రధాన కార్యదర్శిగా దేవసాని కృపాకర్, కోశాధికారిగా పబ్బ సంతోష్‌లతో పాటు కార్యవర్గ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ కార్యక్రమంలో లయన్స్‌క్లబ్ బాధ్యులు పరుశరాములు, రాఘవరావు, జైపాల్‌రావు, బుచ్చిరెడ్డి, సుధాకర్‌రెడ్డి, హరి కిషన్ రెడ్డి, ప్రకాశం, పాల్గొన్నారు.

## గుండె పోటుకుతో మృతి

**ప్రజాపక్షం/జగదేవ్‌పూర్:** పాఠశాల తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఓ ఉపాధ్యాయుడు గండె నొప్పితో అస్వస్థతకు గురికాగా ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గ మధ్యలోనే మృతి చెందిన హృదయ విచారకర సంఘటన జగదేవ్‌పూర్ మండలంలో చోటు చేసుకుంది. మండలంలోని వట్టిపల్లి గ్రామానికి చెందిన కొత్తొజు సోమచారి(55) పీర్లపల్లి ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్నారు. రోజు వారిలాగానే శుక్రవారం పాఠశాలకు వెల్లిన ఆయన తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలు బోధిస్తున్న క్రమంలో గండే పోటుతో తీవ్ర అస్వస్థతకు గురికాగా తోటి ఉపాధ్యాయులు హుటాహుటిన జగదేవ్‌పూర్‌లోని ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పసిస్థితి విషమంగా ఉండటంతో ఆ వైద్యుని సూచన మేరకు మెరుగైన చికిత్సా నిమిత్తం హైదరాబాద్‌కు తరలిస్తుండగా కిసర సమీపంలోకి చేరుకోగానే ఉపాధ్యాయుడు మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. ఉపాధ్యాయుడు ఆకస్మికంగా మృతి చెందడంతో ఉపాధ్యాయ సంఘాలు తీవ్ర విచారం వ్యక్తం చేశాయి.

# అక్కపెల్లి రిజర్వాయర్ పూర్తి చేయాలి

## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్



**ప్రజాపక్షం / ధర్మపురి :** ధర్మపురితో పాటు మరో 10గ్రామాల రైతాంగానికి సాగునీటిని అందించే అక్కపెల్లి రిజర్వాయర్ పూర్తి చేసి రైతులను ఆదుకోవాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా ధర్మపురి మండలంలో శుక్రవారం ఆయన పర్యటించారు. అక్కపెల్లి చెరువును సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం రూ. లు 72కోట్ల అంచనాలతో అక్కపెల్లి రిజర్వాయర్‌ను మంజూరు చేసి పనులు ప్రారంభించినట్లు నేటి ప్రభుత్వం నాటి పనులను కొనసాగించకుండా నిలిపివేయడంతో రైతులకు ఇబ్బందులు కలుగుతున్నాయని ఆరోపించారు. అక్కపెల్లి రిజర్వాయర్ పూర్తి అయితే మండలంలోని పది గ్రామాలలో 5వేల ఎకరాల ఆయకట్టుకు నీరు అందుతుందని యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రైతుల సమస్యలను గుర్తించి ఆనాడు నియోజకవర్గంలో 14లిఫ్టులు చెక్ డ్యాములు మంజూరు చేసి సౌకర్యం కల్పించామని నేడు కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను గాలికి వదిలేసి పట్టించుకోవడం లేదని తెలిపారు. రంగదాముని పల్లెలో ట్రాన్స్‌ఫార్మర్లు చెడిపోగా, ధర్మపురి మండలంలోని దమ్మన్నపేట లో స్టార్టర్లు కాలిపోయిన స్థానిక మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కానీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. సాగునీటి సమస్యలను శాశ్వతంగా పరిష్కరించేందుకే కేసిఆర్ కాళేశ్వరం రూపకల్పన చేసి అన్ని చెరువులను నింపే విధంగా చరయలు చేపట్టారని కేవలం ఒక్క పిల్లర్ కుంగిందని కేసిఆర్‌ను బదనాం చేస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఇప్పటికైనా కాళేశ్వరం ప్రాజెక్టును రిపేర్ చేయించి ప్రజలకు రైతుల సమస్యలను రైతుల పట్ల అవగాహన లేక పాలన చేయడంతో అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని, కేవలం తప్పుడు విధానాలు అమలు చేస్తూ రైతులను ఇబ్బందులు గురి చేస్తున్నారని దుయ్యబట్టారు. పది సంవత్సరాల కాలంలో రైతుల ఆత్మహత్యలు లేకుండా పాలన చేశామని నేడు అనేక మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆరోపించారు. అక్కపెల్లి రిజర్వాయర్ సంబంధించిన గోదావరి ఒడ్డున బావి తవ్వడం పూర్తయిందని మిగతా పనులు పూర్తి చేసి చెరువులు నింపే విధంగా చర్యలు చేపట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మాజీ మంత్రి వెంట డిసిఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ సత్తెమ్మ, ఎఎంసి మాజీ చైర్మన్ రాజేష్, భీమయ్య, మహిపాల్ రెడ్డి, మల్లేశం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## ఫ్యాక్టరీ పునః ప్రారంభ పాదయాత్రను విజయవంతం చేయాలి



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** ఈ నెల 20న తారీఖున ఆదివారం రోజున ఇందూర్ పార్లమెంట్ సభ్యుడు ధర్మపురి అరవింద్ నాయకత్వంలో మండల బిజెపి పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి షుగర్ ఫ్యాక్టరీ పునఃరుద్ధరణ లక్ష్యంగా చేపట్టిన పాదయాత్రను విజయవంతం చేయాలని బిజెపి మండల అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా శుక్రవారం మండలంలోని అన్ని గ్రామాల్లో భారతీయ జనతా పార్టీ నాయకులను కార్యకర్తలు, చెరుకు రైతులను కలిసి అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మండల ఉపాధ్యాక్షుడు వాకిటి తిరుపతి రెడ్డి, ఓబిసి మోర్చాఅధ్యక్షుడు గజ్జి శ్రీనివాస్, నాయకులు కాంతయ చారి, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## పంట విస్తీర్ణం ఆధారంగా యూరియా విక్రయించాలి

**ప్రజాపక్షం / మల్లాపూర్ :**మల్లాపూర్ చిట్టాపూర్ ముత్యంపేట సిరిపూర్ గ్రామాలలోని వ్యవసాయ సహకార సంఘాలలో జిల్లా సహకార సంఘాల అధికారి సిహెచ్ మనోజ్ కుమార్ శుక్రవారం ఆ కస్మికంగా తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సహకార సంఘాల ఆధ్వర్యంలో విక్రయిస్తున్న యూరియా అమ్మకాల తీరును పరిశీలించి రైతుల ఆధార్ కార్డు పట్టాదారు పాసు పుస్తకాల ఆధారంగా యూరియా విక్రయించాలని,రైతులకు అవసరమైన ఎరువులను అందుబాటులో ఉంచి, పిఓఎస్ మిషన్ ద్వారానే ఎరువుల విక్రయాలు జరపాలని సిబ్బందిని ఆదేశించారు. ఈయన వెంట మెట్‌పల్లి క్లస్టర్ అసిస్టెంట్ రిజిస్టర్ మారుపాక శ్రీనివాస్, సిఈవోలు రమేష్, రాజేశ్వర్, రవితేజ తదితరులు ఉన్నారు.

## స్వీయ రక్షణ కోసం సిసి కెమెరాలు

### ఎస్‌పి మహేష్ గీతే



**ప్రజాపక్షం / చందుర్తి :** మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు స్వీయ రక్షణ కోసం సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ మహేష్ గీతే పిలుపునిచ్చారు. మండలంలోని కిష్టంపేట గ్రామంలో గ్రామ ప్రజల సహకారంతో ఏర్పాటు చేసిన 9 సిసి కెమెరాలను శుక్రవారం ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేరాల నియంత్రనలో సిసి కెమెరాలు ఎంతగానో ఉపయోగపడతాయన్నారు. గ్రామంలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరిగిన , అనుమానస్పద వ్యక్తుల కదలికలు సిసి కెమెరాల ద్వారా సులభంగా కనిపెట్టవచ్చన్నారు. సిసి కెమెరాలు రాత్రింబవల్లు ప్రజలకు రక్షణ గా నిలుస్తూ , కేసుల చేదనలో సాక్ష్యాలుగా నిలుస్తాయన్నారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ మండలం లో శాంతి భద్రతల రక్షణకు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమం లో చందుర్తి సిఐ వెంకటేశ్వర్లు , ఎస్సై రమేష్ , పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులను గెలిపించాలి

### కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి



**ప్రజాపక్షం/చొప్పదండి:** పల్లె పల్లెకు కాంగ్రెస్ జెండా సబ్బండ వర్గాలకు ప్రజా ప్రభుత్వ అండ కార్యక్రమంలో భాగంగా మండలంలోని పెద్ద కుర్మపల్లె, రేవెల్లి గ్రామాల్లో గ్రామ ఇన్‌చార్జిలు కొట్టె అశోక్, అనుమల్ల సత్యం గ్రామశాఖ అధ్యక్షులు కూకట్ల రాజేష్, కొత్తూరు అజయ్ ఆధ్వర్యంలో పార్టీ జెండా ఆవిష్కరించి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. అనంతరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలను అందించడంతో పాటు ప్రాధాన్యత క్రమంలో అభివృద్ధిని వేగవంతం చేస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం దూరదృష్టితో చొప్పదండి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో ముందు వరుసలో ఉంచడమే కాకుండా ప్రత్యేకంగా చొప్పదండి మండలాన్ని అభివృద్ధి చేస్తున్నామన్నారు. రాబోవు రోజుల్లో ప్రజాప్రభుత్వానికి సంపూర్ణ మద్దతు అందించి స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మన్ మునిగాల రాజేందర్, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు పురం రాజేశం, మాజీ ఎంపిటిసి కూకట్ల తి రుపతి, మాజీ సర్పంచ్ కొత్తూరు శంకరయ్య, మాజీ ఉపసర్పంచ్ దామోదర్ రెడ్డి, రమణారెడ్డి, కూకట్ల బీరయ్య, పట్టణ అధ్యక్షుడు నిజానపురం చందు, ఆత్మ చైర్మన్ గుర్రం రాజేందర్ రెడ్డి, నాయకులు ముద్దం తిరుపతిరెడ్డి, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, తాళ్లపెల్లి శ్రీనివాస్ గౌడ్, ముద్దసాని రంగన్న, మావురపు రాములు, గుర్రం రమేష్ గౌడ్, కడారి శంకర్, రమణారెడ్డి, జక్కుల అనిల్ కుమార్, సోమిడి శ్రీనివాస్, కొ ట్టె చందు, జక్కుల జనార్ధన్,బండారిరాజేష్,ఇరుకుల్ల అరుణ్ తదితరులున్నారు.

## ఎమ్మెల్యే చేతుల మీదుగా సన్మానం



**ప్రజాపక్షం / మల్లాపూర్ :** కేంద్ర ప్రభుత్వ రైతు ఉత్పత్తి దారు సంస్థ పథకంలో భాగంగా మల్లాపూర్ సహకార సంఘం ఎంపిక కాగా శుక్రవారం సంఘ చైర్మన్ వేంపేట నర్సారెడ్డిని ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శాలువాతో ఘనంగా సన్మానించి సొసైటీ అభివృద్ధికి చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు తోట శ్రీనివాస్, చిట్టాపూర్ చైర్మన్ మోహన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపిపి గౌరు నగేష్, నాయకులు డీలర్ మల్లయ్య, శరత్, కొమ్ముల జీవన్ రెడ్డి, లింగ స్వామి గౌడ్, లక్ష్మ ణ్ తదితరులు ఉన్నారు.

## కులాంతర వివాహాలకు రక్షణ చట్టం చేయాలి

### కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్

ప్రజాపక్షం/కరీంనగర్: తెలంగాణ రాష్ట్రంలో ఈ యేడాది కాలంలోనే 10 కుల దురహంకార హత్యలు జరిగాయని, గత బిఆర్ఎస్ సర్కారు హయాంలో రేవంత్ రెడ్డి కులాంతర వివాహాల రక్షణచట్టం తెస్తామని చెప్పి ఎందుకు చేయడం లేదని,ఇంకా ఎంతమంది కులదురహంకారానికి బలికావాలో రేవంత్ సర్కారు సమాధానం చెప్పాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి తిప్పారపు సురేష్ డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా వెల్గటూరు మండలం కిషన్‌రావు పేట గ్రామంలో నలుగు మల్లేష్(26) అదే గ్రామానికి చెందిన యువతి గత కొన్నేళ్లుగా ప్రేమలో ఉన్నారని, ఆ యువతికి వేరే వ్యక్తితో పెళ్లికి సిద్ధం చేస్తున్న సమాచారంతో వారి ఇంటికి వెళ్లి మల్లేష్ అడిగితే ఆగ్రహించిన ఆ అమ్మాయి తండ్రి, బాబాయి కత్తులతో దాడి చేసి కులదురహంకార హత్యకు పాల్పడ్డారని చెప్పారు. మల్లేష్ తక్కువ కులం కావడంతో ఈ హత్య జరిగిందన్నారు. కుల దురహంకార హత్యలు రోజురోజుకీ పేట్రోగిపోతుందని, రాష్ట్ర ప్రభుత్వం ఈ హత్యలను అరికట్టడంలో తీవ్రంగా విఫలమైందన్నారు. రాజ్యాంగం ప్రకారం చట్టబద్ధంగా ఇద్దరూ మేజర్లు అయిన తర్వాత వివాహం తప్పు కాదన్నారు. కుల అహంకారంతో ఆ జంటను విడదీయడం లేదా యువకుడిని పొట్టన పెట్టుకోవడం పరిపాటిగా మారిందన్నారు. కులాంతర వివాహితులకు రక్షణ చట్టం చేయకుండా, వీటిని అరికట్టలేమని పేర్కొన్నారు. నలుగు మల్లేష్ తాను ప్రేమించిన యువతి తోటే కాపురం చేస్తానని చెప్పడం ఏ విధంగా నేరమవుతుందన్నారు.

## ఘనంగా పోచమ్మ బోనాలు

**ప్రజాపక్షం / చందుర్తి :** మండల కేంద్రం లోని నవత ఇంగ్లీష్ మీడియంలో పాఠశాలలో శుక్రవారం పోచమ్మ బోనాలు ఘనంగా నిర్వహించారు. నెత్తిన బోనాలు, పోతరాజుల వేషాధారణలలో విద్యార్థులు ఆటపాటలతో అమ్మవారికి బోనాలు సమర్పించారు. పాఠశాలలో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి సంప్రదాయల పట్ల చిన్ననాటి నుండే అవగాహణ పెంపొందుతుందని పాఠశాల కరస్పాండెంట్ పత్తిపాక నాగరాజు అన్నారు. ఈ కార్యక్రమంలోపాఠశాలఅధ్యాపకబృందం పాల్గొన్నారు.



## మాక్ ఎలక్షన్స్‌తో ఎన్నికలపై పూర్తి అవగాహన



**ప్రజాపక్షం/వీర్నపల్లి:**మండల కేంద్రంలోని తెలంగాణ స్టేట్ మోడల్ స్కూల్‌లో సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో శుక్రవారం మాక్ ఎలక్షన్ నిర్వహించారు. విద్యార్థులకు ప్రజాస్వామ్య వ్యవస్థ, ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించడానికి స్కూల్ హెడ్ బాయ్, హెడ్ గర్ల్ ఎన్నికలు నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ కే ఆశోక్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులు ఓటింగ్ విధానం, ఎన్నికల నర్వహణ వంటిపలు అంశాల గురించిపూర్తిగా తెలుసుకున్నారని అన్నారు. పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కెజిబివి పాఠశాలను తనిఖీ చేసిన అడిసినల్ కలెక్టర్



**ప్రజా పక్షం/మల్యాల :** జగిత్యాల జిల్లా మల్యాల మండల కేంద్రం లోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల, తాటిపెల్లి బాలికల గురుకుల పాఠశాల ను జగిత్యాల జిల్లా అడిసినల్ కలెక్టర్ (రెవెన్యూ) బి. ఎస్.లత శుక్రవారం ఆకస్మిక తనిఖీ చేశారు. హాస్టల్ లో గల వంటగది , స్టోర్ రూం లను పరిశీలించి,సిబ్బందికి తగు సూ చనలు చేశారు. అదేవిధంగా విద్యార్థులకు మెను ప్రకారం అన్ని అందుతున్నాయా లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు.వర్షాకాలం సీజన్ లో శుభ్రంగా వుండాలని,తెలిపారు.ఈ కార్యక్రమంలో తసిల్దార్ వసంత ,గిర్దావార్ తిరుపతి ఉన్నారు.